# వాస్తవం డెయిలీ.కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

గురువారం 03.09.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)


## ఈ-సిగరెట్లపై ఈగల్ నజర్

### ఆన్‌లైన్‌లో కొని మైనర్లకు అమ్ముతున్న ఇద్దరి అరెస్టు

**హైదరాబాద్,సెప్టెంబరు 2 :** నిషేధిత ఈ–సిగరెట్ల వ్యాపారం తెలంగాణలో జోరుగా సాగుతోంది. ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌ల్లో అందుబాటులో ఉన్న ఈ–సిగరెట్లు కొనుగోలు చేసి వాటిని మైనర్లకు విక్రయిస్తున్న ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. అలాగే, ఆన్‌లైన్‌లో ఈ–సిగరెట్లు విక్రయిస్తున్న వెబ్‌సైట్లపైనా కేసులు నమోదు చేశారు. హైదరాబాద్‌లో కొందరు బాలురు ఈ–సిగరెట్లు తాగుతున్న వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరలైంది. ఆ వీడియోలోని ప్రదేశాన్ని గుర్తించిన ఈగల్ అధికారులు ఆ ప్రాంతంలో నిఘా పెట్టారు. 15 నుంచి 17 ఏళ్ల మధ్య వయస్సున్న నలుగురు బాలురు ఈ–సిగరెట్లు తాగడానికి అక్కడి రాగా అదుపులోకి తీసుకుని సోదా చేశారు. వారి నుంచి రెండు ఈ–సిగరెట్లు స్వాధీనం చేసుకున్నారు. అలాగే వారిని విచారించగా.. ముషీరాబాద్ ప్రాంతానికి చెందిన ఆర్సలాన్ అనే విద్యార్థి ఆన్‌లైన్‌లో ఈ–సిగరెట్లు కొనుగోలు చేసి వాటిని మైనర్లకు విక్రయిస్తున్నట్టు తేలింది.

# తెగని పంచాయితీ..



## తగ్గని కొండా..రేవంత్‌తో ఢీ అంటే ఢీ

ఢిల్లీ వేదికగా కొండా సురేఖ వ్యవహారం కొత్త మలుపు తీసుకుంది. తన పైన హైకమాండ్ చర్యలకు సిద్ధం అవుతున్న వేళ కొండా సురేఖ నేరుగా సీఎం రేవంత్‌తో అమీ తుమీకి సిద్ధం అయ్యారు. తనపైన చర్యలు తీసుకునే ముందే రేవంత్ పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పార్టీ చీఫ్ ఖర్గేతో భేటీ అయిన కొండా ఆ తరువాత ఈ వ్యాఖ్యలు చేశారు. బీసీ కార్డు తెర మీదకు తీసుకొచ్చారు. తన పైన వేటు వేస్తే ఆ వెంటనే తీసుకోవాల్సిన నిర్ణయాలతోనూ సురేఖ సిద్ధం అయినట్లు తెలుస్తోంది.

**తనపైన చర్యలు తీసుకునే ముందు రేవంత్ పైన చర్యలు తీసుకోవాలి**

**ఢిల్లీలో తేల్చేసిన కొండా సురేఖ**

**నా కుమార్తె చేసిన వ్యాఖ్యలకు నేనెలా బాధ్యత వహిస్తా?**

14లో..

**పదేళ్లు సీఎంగా ఉంటానని రేవంత్ ఎలా చెబుతారు?**

**పరకాల సీటు రేవంత్ ఎలా ప్రకటిస్తారు?**

**ఇది క్రమశిక్షణా రాహిత్యం కిందకు రాదా?**

**రేవంత్ పైన చర్యలు ఉండవా?**

**తెరమీదకి బీసీ కార్డు**



## కాంగ్రెస్‌లో కొత్తవాళ్ల పెత్తనాన్ని సహించం

**తెలంగాణలో వైఎస్ రాజశేఖర్ రెడ్డికి లక్షలాది మంది అభిమానులు**

**తాము వైఎస్సార్ నిజమైన శిష్యులం**

**వైఎస్సార్ స్ఫూర్తితోనే తాను రాజకీయాల్లోకి వచ్చా**

**రాజకీయాల్లో ఉన్నంతకాలం ఆయన ఆశయాల సాధన కోసం పనిచేస్తా**

**వైఎస్సార్‌ను ఎప్పటికీ మరవను**

**ఎంతమంది కుట్రలు చేసినా, బెదిరింపులకు పాల్పడినా భయపడేది లేదు**

**ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్‌ను నమ్ముకున్న నిజమైన కార్యకర్తలకు అన్యాయం జరగకుండా చూస్తా**

**రాజ్‌గోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు**

**మునుగోడు :** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉమ్మడి ఏపీ మాజీ సీఎం, దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కొత్తగా పార్టీలోకి వచ్చిన కొందరు కాంగ్రెస్‌ను కబ్జా చేసి అధికారం చెలాయించాలని చూస్తున్నారని ఆరోపించారు. అలాంటి ప్రయత్నాలను తాను చూస్తూ ఊరుకోబోనని హెచ్చరించారు. తెలంగాణలో వైఎస్ రాజశేఖర్ రెడ్డికి లక్షలాది మంది అభిమానులు ఉన్నారని రాజ్‌గోపాల్ రెడ్డి అన్నారు. తాము వైఎస్సార్ నిజమైన శిష్యులమని పేర్కొన్నారు. వైఎస్సార్ స్ఫూర్తితోనే తాను రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. రాజకీయాల్లో ఉన్నంతకాలం ఆయన ఆశయాల సాధన కోసం పనిచేస్తానని, వైఎస్సార్‌ను ఎప్పటికీ మరచిపోబోనని అన్నారు. ఎంతమంది కుట్రలు చేసినా, బెదిరింపులకు పాల్పడినా తాను భయపడేది లేదన్నారు. ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్‌ను నమ్ముకున్న నిజమైన కార్యకర్తలకు అన్యాయం



జరగకుండా చూస్తానని రాజగోపాల్‌రెడ్డి స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు పెద్దఎత్తున 'సీఎం.. సీఎం' అంటూ నినాదాలు చేశారు. దీనిపై స్పందించిన రాజ్‌గోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. 'నన్ను సీఎం.. సీఎం' అని పిలుస్తున్నారు. ఆ సమయం గనక వస్తే దాన్ని బ్రహ్మదేవుడు కూడా ఆపలేడు' అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను మరోసారి అధికారంలోకి తీసుకొచ్చి 'రాజన్న రాజ్యం' కొనసాగిస్తామని రాజ్‌గోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

## తుది పోరుకు తిలక్ సేన

### సెమీస్‌లో నార్త్‌పై సౌత్ జోన్ విక్టరీ.. వర్మ కెప్టెన్ ఇన్నింగ్స్



**బెంగళూరు:** ప్రతిష్టాత్మక దులీప్ ట్రోఫీలో హైదరాబాదీ తిలక్ వర్మ కెప్టెన్సీలోని సౌత్ జోన్ ఫైనల్ చేరింది. బుధవారం ముగిసిన రెండో సెమీస్‌లో 7 వికెట్ల తేడాతో నార్త్‌జోన్‌ను ఓడించింది. ప్రత్యర్థి నిర్దేశించిన 182 పరుగుల లక్ష్య ఛేదనను ఆ జట్టు 43.1 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది. తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీతో చెలరేగిన కెప్టెన్ తిలక్ (79 బంతుల్లో 8 ఫోర్లతో 51 నాటౌట్) అర్ధశతకానికి తోడు జగదీశన్ (43), రిక్కీ భుయ్ (42), స్మరణ్ (32 నాటౌట్) రాణించారు. ఆఫ్‌సైడ్‌లో చూడచక్కని షాట్లు ఆడిన తిలక్ స్పిన్నర్ల బౌలింగ్‌లో రివర్స్ స్వీప్, ప్యాడిల్ స్వీప్ షాట్లతో అలరించాడు. దులీప్ ట్రోఫీ ఫైనల్‌కు చేరడం సౌత్‌జోన్‌కు ఇది 24వ సారి కావడం గమనార్హం. ఈనెల 6 నుంచి చెన్నై వేదికగా జరిగే ఫైనల్‌లో సౌత్ జోన్.. ఈస్ట్‌జోన్‌తో అమీతుమీ తేల్చుకోనుంది.

# ప్రజా పాలన కాదు.. శని పాలన

### 1000 రోజుల సీఎం రేవంత్ పాలనపై షార్జిషీట్ విడుదల

### కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగిన కేటీఆర్




**హైదరాబాద్:** విస్తరాకుల దగ్గర కుక్కలు కొట్టుకున్నట్లు.. రాష్ట్ర సంపాదన కోసం మంత్రులు, ముఖ్యమంత్రి తన్నుకున్నారు. అసమర్థత ప్రో మ్యాక్స్, అవినీతి అల్ట్రా మ్యాక్స్, అరాచకం ఐ మ్యాక్స్.. ఆ స్థాయిలో అవినీతికి పాల్పడ్డారని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. బుధవారం రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి 1000 రోజుల దగా పాలనపై హరీశ్ రావుతో కలిసి తెలంగాణ భవన్‌లో షార్జిషీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రజా పాలన కాదు వెయ్యి రోజుల శని పాలన అన్నారు. వెయ్యి రోజులుగా ప్రజలకు నరకం చూపిస్తున్నారు. ఆర్థిక, సామాజిక విధ్వంసం తప్ప చేసింది ఏమీ లేదన్నారు. ఈ శతాబ్దం అతి పెద్ద మోసం కాగ్రెంస్ మోనిఫెస్టో అని విమర్శించచరు. జల ద్రోహం చేస్తున్న జలగల పాలన అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుకు చంచాగిరి చేస్తూ గురువుగారికి దక్షిణగా కృష్ణా, గోదావరి నీళ్లు ఇస్తున్నాడు. అందాల పోటీలకు పెట్టిన ఖర్చులో పదో వంతు ఖర్చు చేస్తే కాఫర్ డ్యాం కట్టి నీళ్లు ఇయ్యొచ్చని ఇంజనీర్లు చెప్పారు. వారికి బెల్టు ట్రీట్‌మెంట్ ఉంటుందని భయపెట్టారన్నారు. ఎస్ఎల్‌బీసీ కుప్ప కూల్చినా, చెక్కు డ్యాంలు కూలినా బీజేపీ, ఎన్‌డీ ఎస్ఏ నోరు తెరువదు. జీఆర్ఎంబీలో తెలంగాణ ప్రాజెక్టులు రద్దు చేయాలని ఎజెండా పెడితే పారిపో తున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు మోచేయి నీళ్లు తాగే అధికారి ఆదిత్య నాద్ దాస్‌ను సలహాదారుగా పెడితే తెలంగాణకు నీళ్లు ఎలా వస్తాయని ప్రశ్నించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూములను కొల్లగొడుతున్నారు. రూ.50 వేల కోట్లతో రుణమాఫీ చేస్తామని రూ.20 కోట్లతో ముగించారని మండిపడ్డారు. నీళ్లు అడిగితే కోసి రక్తం చల్లమన్నారు. యూరియా అడిగిన రైతులపై లాఠీ చార్జి చేశారు. కాళేశ్వరంపై కక్ష రైతన్నకు శిక్ష, మోటర్లుకు మీటర్లు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుబంధు బందు అయింది. రాహుల్ బంధ్ చాలయిందని ఎద్దేవా చేశారు.




## కవిత చేతుల్లో బీఆర్ఎస్ అక్రమాస్తుల బండారం

**బీఆర్ఎస్‌కు రూ.1,489 కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయి?**

**దళితులు, రాష్ట్ర ప్రజలను కొల్లగొట్టి కూడబెట్టినవే అవి**

**22ఏ నిషేధిత జాబితా పేరుతో భూదోపిడీకి పాల్పడ్డారు**

**అసెంబ్లీ ఎన్నికలకు 3 నెలల ముందు 580 ఎకరాలకు ఓఆర్‌సీలు..వాటిని పొరుగు రాష్ట్ర రాజులకు కట్టబెట్టారు**

**22ఏ సమస్యలను పరిష్కరించి బాధితులకు న్యాయం చేస్తాం..మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

వివరాలు...14లో..

## సినిమా హీరో మంచు మనోజ్‌తో తీగుల్ ఎల్లం శివాజీ రాజు ఆత్మీయ భేటీ



మంచు మనోజ్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన తీగుల్ ఎల్లం శివాజీ రాజు

వాస్తవం : జగదేవపూర్

హైదరాబాద్: సినీ నటుడు మంచు మనోజ్‌ను ఈరోజు ఆయన నివాసంలో తీగుల్ ఎల్లం శివాజీ రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు ఆత్మీయంగా పలకరించుకుని, పలు అంశాలపై స్నేహపూర్వకంగా చర్చించుకున్నారు. సినీ రంగానికి సంబంధించిన విషయాలతో పాటు, సమాజంలో జరుగుతున్న పలు అంశాలపై కూడా ఇరువురి మధ్య ఆత్మీయ సంభాషణ జరిగినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంచు మనోజ్‌తో భేటీ కావడం ఎంతో సంతోషంగా ఉందని తీగుల్ ఎల్లం శివాజీ రాజు పేర్కొన్నారు. ఈ మర్యాదపూర్వక భేటీ స్నేహపూర్వక వాతావరణంలో జరిగింది.

## అనారోగ్యంతో వ్యక్తి మృతి

### శంకరయ్యకు భార్య, కుటుంబ సభ్యులు లేరు



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలం కుళ్ళిన మృతదేహం ఇంటి నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు గుర్తించారు. అంత్యక్రియలకు ఆదుకోగలరు. రాజన్న సిరిసిల్ల జిల్లా. ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామానికి చెందిన మిడిదొడ్డి శంకరయ్య తండ్రి రామయ్య (75) అనారోగ్యంతో మృతి చెందాడు. స్థానికుల వివరాల ప్రకారం శంకరయ్య వారం రోజుల క్రితం అనారో గ్యానికి గురి కాగా సుమారు మూడు రోజుల నుండి మంచా నికి పరిమితం అయ్యాడు, శంకరయ్య ఇంటి నుండి బయట కు రాకపోవడంతో నేడు ఉదయం స్థానికులకు అనుమానం వచ్చి ఇంటి తలుపులు తెరిచి చూడగా శంకరయ్య మరణించి నట్లు గుర్తించారు, శంకరయ్య మృతదేహం కుళ్ళిపోయి దు ర్వాసన వస్తుందని తెలిపారు, శంకరయ్యకు భార్య కానీ కుటుంబ సభ్యులు ఎవరూ లేరు, శంకరయ్య , శంకరయ్య మరణం స్థానికులను మరియు గ్రామస్తులను కలచివేసింది.

## రాజన్నపేట పాఠశాలలో విద్యార్థులకు ఉచిత యూనిఫామ్స్ పంపిణీ



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామంలోని ఎంపీయూపీఎస్ పాఠశాలలో విద్యార్థినీ,విద్యార్థులకు ఉచిత యూనిఫామ్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మ ఆ దర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీమతి మంజుల, గ్రామ సర్పంచ్ కల్లూరి బాపురెడ్డి, ఉప సర్పంచ్ ఉడుగుల యాదగిరి, వార్డు సభ్యులు,మాజీ సర్పంచ్ శంకర్, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్,ఉపాధ్యాయులు ప్రవీణ్ రావు, విజయలక్ష్మి, వేణుమాధవ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్స్ అందజేయడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# పేదల గుండెల్లో వైఎస్సార్ చిరస్థాయిగా నిలిచారు

### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మారెళ్ల భాస్కర్ రెడ్డి



వాస్తవం : మద్దూరు

దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి వర్ధంతి సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. మండల అధ్యక్షుడు మారెళ్ల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మారెళ్ల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. వైఎస్సార్ ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకుని, పేదలు, రైతులు, విద్యార్థులు, మహిళలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిన మహానేత అని కొనియాడారు. రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, పేదలకు గృహ నిర్మాణం, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి అనేక సంక్షేమ పథకాల ద్వారా లక్షలాది కుటుంబాలకు వైఎస్సార్ అండగా నిలిచారని గుర్తు చేశారు. పేదల సంక్షేమం, రైతుల అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. వైఎస్సార్ భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు, ప్రజా సేవా కార్యక్రమాలు నేటికీ ప్రజల జ్ఞాపకాల్లో నిలిచాయని పేర్కొన్నారు. పేద ప్రజల గుండెల్లో వైఎస్సార్‌కు ప్రత్యేక స్థానం ఉందని మారెళ్ల భాస్కర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి, డీసీసీ కార్యదర్శులు బోయిని శ్రీనివాస్, రామడుగు బాలరాజు, జీడికంటి సురేష్, తోడెంగల భాస్కర్, ప్రధాన కార్యదర్శి నలగొప్పుల రాజుగౌడ్, జక్కిరెడ్డి తిరుపతి రెడ్డి, ఎండీ ఆరిఫ్, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అలాగే చిలుక రాంబాబు, ఒగ్గు రవి, కూకట్ల ఆంజనేయులు, దుర్గం కుమారస్వామి, సుందరగిరి బాలకిషన్, నారదాసు నర్సింలు, గౌరిగే శారద, సర్పంచ్ సుందరగిరి సత్యనారాయణ, వార్డు సభ్యులు మల్లిగారి రంజిత్, గుండెగొని స్వాతి–రాకేష్, మండల నాయకులు ఎండీ శౌకత్, వీరేందర్ తదితరులు పాల్గొని వైఎస్సార్‌కు ఘన నివాళులర్పించారు.

# పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

### మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహణ



వాస్తవం : చెన్నూర్ ఆర్సి

రాష్ట్ర యువజన విభాగం నాయకులు సిద్ధూ ఆధ్వర్యంలో జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 8 గంటలకు చెన్నూర్‌లోని ఆంజనేయ స్వామి ఆలయంలో పవన్ కళ్యాణ్ పేరు మీద ప్రత్యేక అర్చన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చెన్నూర్ పాత బస్టాండ్‌లో భారీ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. తదుపరి అన్నపూర్ణ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం నిర్వహించడంతో పాటు, జనసేన పార్టీ కార్యకర్తలు, అభిమానులతో కలిసి కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధూ మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవిస్తూ ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. అలాగే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని పలు థియేటర్లలో పవన్ కళ్యాణ్ అభిమానుల కోసం 'పంజా' చిత్రాన్ని వీక్షించేందుకు టికెట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలు, శ్యామ్, నవీన్ గంధం, సాయి మామిడి, పొన్నం సాయి, రఘు, హరీష్, సాయి కిరణ్,ఆడేటి సాయికుమార్,ఆంజనేయ ప్రసాద్,ప్రశాంత్ తదితర జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి మాజీ సర్పంచ్ ఆర్థిక భరోసా



వాస్తవం : మద్దూరు

దూళ్మిట్ట మండల పరిధిలోని జాలపల్లి గ్రామానికి చెందిన పాశికంటి విట్టల్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న స్థానిక మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మీసాగర్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా కుటుంబానికి తనవంతు సహాయంగా రూ.5,000 ఆర్థిక సాయం అందించారు. కుటుంబానికి ఎదురైన కష్టకాలంలో తాము అండగా ఉంటామని, రాబోయే రోజుల్లో కూడా అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ముందుంటామని చొప్పరి వరలక్ష్మీసాగర్ హామీ ఇచ్చారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ దూళ్మిట్ట మండల నాయకులు చొప్పరి సాగర్తో పాటు గ్రామ ప్రజలు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి తమ సానుభూతిని తెలిపారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, విట్టల్ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి,అండగా నిలిచిన మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మీసాగర్‌ను గ్రామస్తులు అభినందించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత



వాస్తవం : మాడుగులపల్లి

మిర్యాలగూడ నియోజకవర్గం మాడుగులపల్లి మండల పరిధిలోని ఇసుకబాయిగూడెం గ్రామ పంచాయతీకి చెందిన పుట్ట శ్రీను 28000, వల్లపుదాసు శ్రీదేవిప్రవీణ్ లకు 20000 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి చేతుల మీదుగా వారికి అందజేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు పునాది ప్రాథమిక విద్యే




వాస్తవం : మనోహరాబాద్

ప్రాథమిక స్థాయిలో విద్యాబోధన పటిష్టంగా ఉంటేనే విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగగలరని మండలంలోని పోతారం గ్రామ సర్పంచ్ పుట్ట వినోద మహేందర్ అన్నారు. బుధవారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏక రూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల చదువుతో పాటు వారి ఆర్థిక,సామాజిక అవసరాలను గుర్తించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు విద్యా ప్రమాణాల పెంపునకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విద్యార్థుల మధ్య ఎలాంటి అసమానతలు లేకుండా ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేస్తోందన్నారు. పాఠశాలల్లో ఇప్పటికే సిబ్బంది అందుబాటులో ఉండటంతో విద్యార్థులు నాణ్యమైన విద్యను పొందేందుకు అవకాశం ఏర్పడిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు..

# 420 హామీలపై బీఆర్ఎస్ భగ్గు

## వర్ధన్నపేటలో ఆరూరి రమేష్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

## జాతీయ రహదారిపై బైఠాయింపు

## మూడు కిలోమీటర్ల మేర నిలిచిన ట్రాఫిక్







వాస్తవం : వర్ధన్నపేట

అబద్ధాల పునాదులపై గద్దెనెక్కిన 420 కాంగ్రెస్ పాలన' అంటూ బీఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీల అమలును ప్రశ్నిస్తూ ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు వర్ధన్నపేట వివేకానంద విగ్రహం నుంచి ప్రారంభమైన ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా కొనసాగింది. 420 అడుగుల పొడవైన ఫ్లెక్సీని ప్రదర్శిస్తూ, '420 బాకీ కార్డులు' ప్రజలకు పంపిణీ చేశారు. అనంతరం అంబేద్కర్ సెంటర్‌లో జాతీయ రహదారిపై బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో సుమారు మూడు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ర్యాలీ ద్వారా ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని నాయకులు తెలిపారు. కాగా, రేవంత్‌రెడ్డి హామీలను నమ్మి మోసపోయామని, మళ్లీ కేసీఆర్ పాలన రావాలని పలువురు ప్రజలు పేర్కొన్నట్లు బీఆర్ఎస్ శ్రేణులు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌తో ప్రజలు తమ అభిప్రాయాలను పంచుకున్న దృశ్యాలు ర్యాలీలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి

### సత్య సాయి సేవా సమితి అనాథ ఆశ్రమంలో అన్నదానం



వాస్తవం : చెన్నూర్ ఆర్సి

మంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామి , పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ ,డిసిసి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత మహానేత డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా చెన్నూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహానేతకు నివాళులు అర్పించిన అనంతరం చెన్నూర్ పట్టణంలోని సత్య సాయి సేవా సమితి అనాథ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆ మహనీయుడు కొనియాడిన సేవలను స్మరించుకుంటూ వారికి 2 నిమిషాలు మౌనం ఘటించి ఆ మహనీయునికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు:చె న్నూర్ మున్సిపల్ చైర్ పర్సన్ పెద్దింటి పద్మ శ్రీనివాస్ . కౌ న్సిలర్లు. అంబటి శంకర్. ఎండి అజ్జిమ్ ఉద్దీన్,చెన్నూరి స్వప్న రాజేష్ . సుద్దనపల్లి సునీత సుశీల్,ఆప్షన్ సభ్యులు. సయ్యద్ సాహిర్ . ఎండి ఖాజా బేగం ఖలీల్. సాధన బోయిన కృష్ణ. చెన్నూర్ పట్టణ కన్వీనర్ లింగంపల్లి మహేష్ ఎం డి. బషీర్. చిర్ల సుధాకర్ రెడ్డి. కుర్మా రాజమల్ల గౌడ్. పాతర్ల నాగరాజు. జాడి రాజేందర్. జాడి ప్రేమ్ చంద్ దాసరి కమలా కర్. ఎండి . హజ్ .చింతల శ్రీనివాస్. చెన్న వెంకటేష్. ఎం డి సుల్తాన్. ఎండి అన్వర్. తగరం కృష్ణ. తగరం రాము. పోగుల లక్ష్మణ్. ఎస్ కే ఆతీఫ్. ఎండి జావీద్ .పెండ్యాల శ్రీ కాంత్. తనుగుల సతీష్. రమేష్ రెడ్డి. శ్రీనివాసరెడ్డి. శ్రవణ్ రెడ్డి. బెల్లంకొండ జనార్ధన్ . రాజా గౌడ్ . ఎండి సలీం. ఎం డి వహీద్ . ఎండి ఇస్మాయిల్ .భోగి మధు. బీమ్ మధు. నేఊ రిశేఖర్. ఎల్లా గౌడ్. ఎండి వసీం. ఎండి సలీం. చెన్నూరి రాజశేఖర్. అట్టెం లక్ష్మీనారాయణ . చింతకింది ప్రశాంత్. మంత్రి రాజయ్య. సైదుల రమేష్ .నవీన్ సచిన్ కార్యకర్తల పాల్గొన్నారు.

# వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలు చిరస్మరణీయం



### కాళ్లకల్ కాంగ్రెస్ నాయకులు

వాస్తవం : మనోహరాబాద్

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా మనోహరాబాద్ మండలంలోని కాళ్లకల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం వైయస్ఆర్ కు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి,ఆయన చేసిన ప్రజాసేవను,సంక్షేమ కార్యక్రమాలను నాయకులు స్మరించుకున్నారు. పేదలు,రైతులు,బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన కృషి చిరస్మరణీయమని నాయకులు పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మద్దూరి నవ్య నాగరాజ్ గౌడ్,ఉప సర్పంచ్ వీరబోయిన ప్రవీణ్ కుమార్ ముదిరాజ్,జిల్లా నాయకులు ఎరుకల నరసింహ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జూపల్లి మల్లారెడ్డి,గ్రామ అధ్యక్షుడు రంగాచారి,మాజీ ఉప సర్పంచ్ తుమ్మ రాజు యాదవ్,నాయకులు సత్యనారాయణ, కృష్ణ,రమేష్,సురేష్,చంద్రయ్య,సాయి గౌడ్,రామస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# అక్కపల్లిలో నూతన అర్బన్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలం అక్కపల్లి గ్రామంలో నూతన అర్బన్ ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ సబేరా బేగం గౌస్ ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ మాదాసు స్రవంతి బాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు లేకుండా నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడం అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుడిది రాజేందర్, బ్లాక్ కాంగ్రెస్ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దొమ్మాటి నరసయ్య, ఉప సర్పంచ్ మందాటి బాబు, పాలకవర్గ సభ్యులు, అక్కపల్లి గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు జంగా భూమిరెడ్డి, గ్రామ ప్రజలు, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




# ఘనంగా పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు



వాస్తవం : వర్ధన్నపేట

జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలను వర్ధన్నపేట నియోజకవర్గంలో జనసేన నాయకులు, కార్యకర్తలు మహిళలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు.వర్ధన్నపేట మండల కేంద్రంలో , శ్రామికులతో కలిసి జనసేన నాయకులు కేక్ కట్ చేసి పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం రైతు, శ్రామికులకు టిఫిన్ బాక్సులను పంపిణీ చేశారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన వేడుకలు నిర్వహించారు అనంతరం వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన జనసేన నాయకులు చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. జన్మదిన వేడుకలను సంబరాలకే పరిమితం చేయకుండా సేవా కార్యక్రమాలతో నిర్వహించడం సంతోషంగా ఉందని నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా జనసేన వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్‌చార్జి బర్ల శివ మాట్లాడుతూ ప్రజా సేవే లక్ష్యంగా జనసేన పార్టీ ముందుకు సాగుతోందన్నారు. పవన్ కల్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి జనసైనికుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజానికి ఉపయోగపడేలా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా జన్మదిన వేడుకలకు సార్థకత చేకూర్చామని తెలిపారు కార్యక్రమాల్లో ఆంజనేయులు రాజావరపు, సునవత్ స్వర్ణ సంతోష్ నాయక్, భైరపాక భరత్ కళ్యాణ్, కొత్తూరు అంజి, భాషిపాక రాజ్‌కుమార్, మొగ్గుల రఘుమోహన్, పెల్లి రాజ్‌కుమార్, తూళ్ల శ్రవణ్, అంజయ్య, బర్ల విశాల్, మంద అన్వేష్, దుబ్బాక రాకేష్, శ్రీధర్ తదితర జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

# మజీద్‌పల్లి రహదారి పనులకు శ్రీకారం



వాస్తవం : మనోహరాబాద్

మండల పరిధిలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామం నుంచి శివారు గ్రామమైన మజీద్‌పల్లి వరకు సర్పంచ్ కందాల రాజనర్సింహ పాలకవర్గ సభ్యులతో కలిసి బుధవారం రహదారి నిర్మాణ పనులకు భూమిపూజ చేసి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రహదారి సౌకర్యాలు మెరుగుపడటంతో ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని తెలిపారు.పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులు ప్రారంభం కావడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామారెడ్డి,పాలకవర్గ సభ్యులు సత్యనారాయణ,సలీమ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహిపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సంజీవ్‌తో పాటు కాంట్రాక్టర్,పలువురు నాయకులు పెంటన్న,గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి పనులపై గ్రామసభలో చర్చ



వాస్తవం : మనోహరాబాద్

మండల కేంద్రమైన మనోహరాబాద్ గ్రామపంచాయతీ పరిధిలో అభివృద్ధి పనులను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో చేపట్టేందుకు గ్రామసభ నిర్వహించారు.వికసిత్ భారత్ గ్రామీణ పథకంలో భాగంగా గ్రామ అవసరాలు,ప్రజల సమస్యలపై సమావేశంలో చర్చించారు.సర్పంచ్ అనూషా భాస్కర్ యాదవ్ అధ్యక్షతన బుధవారం జరిగిన గ్రామసభలో ప్రజలకు అవసరమైన వివిధ అభివృద్ధి పనులను గుర్తించారు.ముఖ్యంగా ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంతో పాటు గ్రామ అభివృద్ధికి అవసరమైన పనులపై అధికారులు,ప్రజాప్రతినిధులు చర్చించారు.వీబీ--జీ రామ్‌జీ పథకం కింద గుర్తించిన పనులను చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు.గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఈకార్యక్రమంలో కార్యదర్శి సంతోష్,టెక్నికల్ అసిస్టెంట్,ఫీల్డ్ అసిస్టెంట్,ఏపీవో ఆదినారాయణ పాల్గొన్నారు.

# వర్ధన్నపేట సీఐగా సంజీవరావు బాధ్యతల స్వీకరణ




వాస్తవం : వర్ధన్నపేట

వర్ధన్నపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా సంజీవరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పారదర్శకంగా పోలీసు సేవలు అందిస్తామని స్పష్టం చేశారు. నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి వర్ధన్నపేట సర్కిల్ పరిధిలో నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపడతామని సీఐ తెలిపారు. నేరాల విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను కట్టడి చేస్తామని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని, సమస్యల పరిష్కారానికి పోలీసుశాఖ తరఫున పూర్తి సహకారం అందిస్తామని సంజీవరావు తెలిపారు.

# పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు




వాస్తవం : గోదావరిఖని

ఈరోజు స్థానిక కళ్యాణ్ నగర్ లోని అజయ్ డెంటల్ హాస్పిటల్ లో డాక్టర్ అజయ్ ఆధ్వర్యంలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన పురస్కరించుకొని పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ 55వ జన్మదినం కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ నిర్వహించడం జరిగింది జరిగింది అనంతరం డాక్టర్ అజయ్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా ఈరోజు దంత సమస్యలు ఉన్నవారికి ఉచితంగా ట్రీట్మెంట్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... చాలా సంవత్సరాలుగా ప్రాంతంలో అభిమానులు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారు ఇక పెద్ద మొత్తంలో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ అభిమానులకు వారు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షులు కార్పొరేటర్ గట్ల రమేష్ నెల కంటి రాము ఫ్యాన్స్ కో ఆర్గనైజర్ గాంధీ రోడ్డ శ్రీనివాస్ అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేసారపు రాకేష్ గండబోయిన అర్జున్ కుమార్ గుండబోయిన అజయ్ కుమార్ మెరిమిడి రాకేష్ ప్రశాంత్ సంజయ్ సంతోష్, అంజి వినయ్ వెంకటేష్ కృష్ణ దాముక పవన్ దినేష్, తదితరులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దండుపల్లిలో అభివృద్ధి పనులపై గ్రామసభ



వాస్తవం : మనోహరాబాద్

మండలంలోని దండుపల్లి గ్రామంలో సర్పంచ్ మరాఠీ నాగరాజు అధ్యక్షతన బుధవారం గ్రామసభ నిర్వహించారు.గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సభలో ప్రధానంగా చర్చించారు.వికసిత్ భారత్‌లో భాగంగా గ్రామీణ రోజ్‌గార్ అభియాన్ మిషన్‌లో చేపట్టాల్సిన పనులను గుర్తించేందుకు ఈ సభ ఏర్పాటు చేశారు.గ్రామంలో అత్యవసరంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరించారు.గ్రామాభివృద్ధికి అవసరమైన పనులను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి,వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి అమలు చేసేలా చర్యలు తీసుకుంటామని సర్పంచ్ నాగరాజు తెలిపారు.గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు అందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు,పంచాయతీ కార్యదర్శి,పలువురు ప్రజాప్రతినిధులు,గ్రామస్తులు పాల్గొన్నారు.




# ప్రశ్నిస్తున్న రామగుండం

### బీజేపీ వారం రోజుల కార్యచరణలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వ 6 గ్యారంటీలు, 420 హామీల వైఫల్యలపై నిలదీసిన బీజేపీ రాష్ట్ర నాయకురాలు సోమారపు లావణ్య

వాస్తవం : గోదావరిఖని

గోదావరిఖని రామగుండం నియోజకవర్గం 8 ఇంక్లైన్ కాలనీలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నుండి ఎన్నికైన 14వ డివిజన్ కార్పొరేటర్ బదావాత్ శంకర్ నాయక్ , 17వ డివిజన్ కార్పొరేటర్ అనుము స్వరూప- రాములు కి,18వ డివిజన్ కార్పొరేటర్ దేవనపల్లి చక్రపాణి కి 19వ డివిజన్ కార్పొరేటర్ మారెల్లి సుశీల కి వినతిపత్రం అందజేసిన అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 3 సంవత్సరాలు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు గాలికి వదిలేసిందని ధ్వజమెత్తారు రైతు భరోసా రుణమాఫీ మహిళలకు నెలకు ?2,500 మహాలక్ష్మి పథకం తులం బంగారం నిరుద్యోగ భృతి వృద్ధాప్య పింఛన్ల పెంపు వంటి ఏ ఒక్క హామీని సరైన రీతిలో అమలు చేయలేదని ఆరోపించారు. 420 వాగ్దానాలతో ప్రజలను మోసం చేసిన అసలైన 420 కాంగ్రెస్ పార్టీ వైఖరిని ప్రజల్లో ఎండగట్టడానికే ప్రశ్నిస్తున్నరామగుండం పేరిట ఈ యొక్క కార్యక్రమాన్ని చేపట్టినట్లు



తెలిపారు.కార్పొరేటర్లు ప్రజా సమస్యలపై కౌన్సిల్ సమావేశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిలదీయాలని 8 ఇంక్లైన్ కాలనీ ప్రాంతంలోని మౌలిక వసతుల కల్పన మరియు అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు ఈ యొక్క కార్యక్రమంలో మాజీ జిల్లా ఉపాధ్యక్షురాలు మాతంగి రేణుక సీనియర్ నాయకులు డమాజీ కౌన్సిలర్ దాసరి శ్రీనివాస్ - సుశీల నాయకులు కన్నూరి భాస్కర్ కొమ్ము శ్రీనివాస్ యాదవ్ అరిగేలా శ్రావణ్ యాదవ్ పొట్ల వెంకటేష్,మారేపెల్లి శ్రీనివాస్ అంకం కుమార్ పంగ రవి,బోటుకు మల్లేష్ పొట్ల శశాంక్ మెరుగు శ్రీనివాస్ రాజేష్ నాయక్ నాగేందర్ ఎడ్లపురం రమేష్ నారీ కుందరపు సత్యనారాయణ ఇల్లందులా మహేష్ భాస్కర్ క్రాంతి పొట్ల సాయితేజ శాంతిరాజ్ వివేక్,సాయికుమార్,మహిళా నాయకురాళ్లు పానుగంటి అంజలి కరుపాకుల మాధవి అధిక సంఖ్యలో కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ సబ్ రిజిస్టర్ కార్యాలయానికి తాళం



### అద్దె కిరాయి చెల్లింపు తరువాతే తరలింపు చేసుకోండి అద్దె భవన యజమాని ఆగ్రహం

వాస్తవం : వేములవాడ

వేములవాడపట్టణంలోని అద్దె భవనంలో కొనసాగుతున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని తరలింపుకు సిద్ధం చేస్తున్నారు. యజమానికి తెలియకుండా మార్కెట్ కమిటీ యాడ్ గోదంలోకి తరలింపు చేస్తుండగా యజమాని ఆందోళనకు దిగి ఆగ్రహం వ్యక్తం చేశారు.సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఈ నెల 3 న మార్కెట్ యార్డ్ కు తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో ఆయన కార్యాలయానికి తాళం వేశారు. తన భవనానికి రావాల్సిన అద్దె బకాయిలను చెల్లించకుండానే కార్యాలయాన్ని తరలించడం సమంజసం కాదని ఇంటి యజమాని పంపరి దేవయ్య పేర్కొన్నారు.గత కొన్ని నెలలుగా పెండింగ్‌లో ఉన్న అద్దె మొత్తాన్ని పూర్తిగా చెల్లించిన తర్వాతే తన ఇంటి నుంచి కార్యాలయాన్ని తరలించాలని ప్రభుత్వాన్ని కోరారు. అద్దె బకాయిలపై అధికారులు స్పందించి, తనకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# హక్కుల కోసం ఉద్యమ శంఖారావం

### ఒకరోజు దీక్షను విజయవంతం చేయాలి

వాస్తవం : ఎల్లారెడ్డిపేట

రెడ్డి సామాజిక వర్గం సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఎల్లారెడ్డిపేట మండల రెడ్డి సంఘం అధ్యక్షుడు కుంభాల సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల సంఘ భవనంలో సెప్టెంబర్ 8న నిర్వహించనున్న ఒకరోజు నిరాహార దీక్షకు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గుండారపు కృష్ణారెడ్డి మాట్లాడుతూ, రెడ్డి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి రూ.1,000 కోట్ల నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు రైతు బీమా పథకాన్ని కొనసా




గించాలని కోరారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం రాజబహద్దూర్ వెంకటరామిరెడ్డి ట్రస్ట్‌కు కేటాయించిన 15 ఎకరాల భూమిని ప్రస్తుత ప్రభుత్వం తిరిగి తీసుకోవడం అన్యాయమని పేర్కొంటూ, ఆ భూమిని వెంటనే తిరిగి అప్పగించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఆర్థికంగా బలహీన వర్గాలకు (ఈబీసీ) సంబంధించిన రిజర్వేషన్లను అన్ని విభాగాల్లో సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. రెడ్డి సామాజిక వర్గం హక్కులు, సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 8న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించనున్న ఒకరోజు నిరాహార దీక్షకు నాయకులు, సభ్యులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల రెడ్డి సంఘం నాయకులు పారిపల్లి సంజీవరెడ్డి, వంగ శ్రీకాంత్‌రెడ్డి, గుర్రాల చంద్రమోహన్‌రెడ్డి, గోపూరి ప్రదీప్‌రెడ్డి, నేవూరి శ్రీనివాస్‌రెడ్డి, బాపురెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

### రోగులకు వైద్య సేవల్లో నిర్లక్ష్యం సహించేది లేదు: తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్

వస్తావం : భూపాలపల్లి

భూపాలపల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన భూపాలపల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి, చికిత్స పొందుతున్న పలువురు రోగులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకోవడంతో పాటు ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన రోగులు, వారి కుటుంబ సభ్యులు దవాఖానాలో ఎదుర్కొంటున్న పలు సమస్యలను రవి పటేల్ దృష్టికి తీసుకువచ్చారు. రోగుల సమస్యలను స్వయంగా తెలుసుకున్న ఆయన వెంటనే ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో మాట్లాడి సమస్యలను వివరించారు. అనంతరం ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజే



శారు. రవి పటేల్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. ఆర్థిక స్థోమత లేని ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులపైనే ఆధారపడుతున్నారని, అలాంటి వారికి సకాలంలో వైద్యం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆసుపత్రిలో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించి రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. వైద్యులు సమయానికి విధులకు హాజరై రోగులకు అందుబాటులో ఉండాలని, చికిత్స విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించరాదని స్పష్టం చేశారు. రోగుల ఆరోగ్యంతో నిర్లక్ష్యంగా వ్యవహరించే పరిస్థితులను తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఏమాత్రం సహించదని హెచ్చరించారు. వైద్య సేవల్లో నాణ్యత పెంచడంతో పాటు రోగులు, వారి సహాయకులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో కూడా ప్రభుత్వ దవాఖానాలోని పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం తమ పార్టీ తరపున పోరాటం చేసిన విషయాన్ని రవి పటేల్ గుర్తు చేశారు. ప్రజలకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే తమ పార్టీ ప్రజల తరఫున ప్రశ్నిస్తుందని తెలిపారు. భవిష్యత్తులోనూ రోగులు, పేద ప్రజల సమస్యల పరిష్కారానికి తెలంగాణ రాజ్యాధికార పార్టీ అండగా నిలిచి పోరాటం చేస్తుందని అన్నారు. దవాఖానాలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించి, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రవి పటేల్ మరోసారి డిమాండ్ చేశారు. చికిత్స విషయంలో నిర్లక్ష్యం లేకుండా అధికారులు పర్యవేక్షణ పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా నాయకులు మడే సంతోష్, లక్ష్మతి రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో విధ్వంస పాలన

22ఏ భూముల సమస్యపై అసెంబ్లీని కదిలిస్తాం
అరచేతుల స్వర్గం చూపించి అందలమెక్కారు
హామీలు అమలు చేయమంటే మొహం చాటేస్తున్నారు
420 హామీల అమలులో కాంగ్రెస్ పార్టీ దారుణ వైఫల్యం
100 రోజులన్నారు..1000 రోజులు అయ్యింది
ఏడు రోజుల పోరు బాటను విజయవంతం చేయండి
ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
కాంగ్రెస్ 420 హామీల అమలుకు బీఆర్ఎస్ పోరుబాట
తొలి రోజు ఇంటింటికి బాకీ కార్డుల పంపిణీ
420 హామీల ఫ్లెక్సీ ప్రదర్శన

వాస్తవం : పటాన్ చెరు

420 హామీల పేరుతో అరచేతిలో స్వర్గం చూపించి అందల మెక్కిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు గడుస్తున్న హామీల అమలులో ఘోరంగా విఫలం కావడంతో పాటు.. విధ్వంస పాలన కొనసాగిస్తుందని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల దగా పాలన నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన వారం రోజుల పోరుబాట కార్యక్రమంలో భాగంగా తొలి రోజు పటాన్ చెరు పట్టణంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నేతృత్వంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఎంజీ రోడ్డు నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ఫ్లెక్సీ ప్రదర్శన, నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రజలకు బాకీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు



చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో పాలన సాగిస్తోందని తీవ్రస్థాయిలో విమర్శించారు. తొంభైవ దశకం నుంచి రాజకీయాల్లో ఉన్నప్పటికీ ఇంత దారుణమైన, దరిద్రమైన పరిపాలనను తాను చూడలేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన 420 హామీలను ప్రజలకు ఇచ్చిన మాటగా భావించి వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరిస్తోందని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా పటాన్ చెరు నియోజకవర్గంలో కూడా ప్రతి ప్రజా సమస్యపై పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. 22ఏ నిషేధిత జాబితాలో ఇలాంటి వివాదాలు లేని భూములను చేర్చడం ద్వారా ప్రజల ఆస్తులను అమ్ముకోలేని, కొనలేని పరిస్థితి ఏర్పడుతోందని ఎమ్మెల్యే అన్నారు. 22ఏ పేరుతో ప్రజల ఆస్తులపై విధిస్తున్న ఆంక్షలను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని తెలిపారు. 22ఏ భూముల సమస్యను అసెంబ్లీలో ప్రధాన అంశంగా లేవనెత్తి, బాధితులకు న్యాయం జరిగే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని ఆయన స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్ తదితర సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఎమ్మెల్యే జీఎంఆర్ ఆరోపించారు. పేదలు, మహిళలు, విద్యార్థులు, రైతులు, సామాన్య ప్రజలకు గతంలో అందిన సంక్షేమ పథకాలు ఇప్పుడు సక్రమంగా అందడం లేదని అన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. పటాన్ చెరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి వార్డు, ప్రతి డివిజన్‌లో బీఆర్ఎస్ పోరు బాట కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు, వాటి అమలు తీరును వివరించాలని సూచించారు. పార్టీ తరఫున పెద్ద సంఖ్యలో బకాయి హామీల కార్డులను సిద్ధం చేశామని, వాటిని నియోజకవర్గంలోని అన్ని డివిజన్లు, వార్డులు, గ్రామాలకు తీసుకెళ్లి ప్రజలకు పంపిణీ చేయాలని నాయకులకు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పోరాటం ఆగదని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కో-ఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# భూముల రీ సర్వే పకడ్బందీగా చేపట్టాలి





జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్
సర్వాయిపల్లి లో భూముల రీ సర్వేను పరిశీలన

వాస్తవం : ఎల్లారెడ్డిపేట

భూముల రీ సర్వే ప్రక్రియ పకడ్బందీగా చేపట్టి, వివరాల నమోదులో తప్పులు లేకుండా చూడాలని రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అధికారులను ఆదేశించారు. భూ భారతి కింద ఎల్లారెడ్డిపేట మండలం సర్వాయిపల్లి గ్రామంలో రోవర్ యంత్రాలతో చేపడుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులు, సర్వేయర్లకు పలు సూచనలు చేశారు. గ్రామంలో ఉన్న రెవెన్యూ, అటవీ భూముల రీ సర్వే కు సంబంధించిన వివరాలను అదనపు కలెక్టర్ ఆరా తీశారు. రీ సర్వే కు సంబంధించి గ్రామంలోని రైతులకు సమాచారం ఇచ్చారా లేదా అనే వివరాలను తెలుసుకున్నారు. నిబంధనల మేరకు సర్వే చేపట్టాలని అధికారులు, సర్వేయర్లను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్, నాయబ్ తహసీల్దార్ వేణు, సర్వేయర్లు, తదితరులు ఉన్నారు.

# వైయస్సార్ సేవలు మరువలేనివి

వాస్తవం : ఎల్లారెడ్డిపేట

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలను బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూడిద రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎస్.కే. సాబేరా బేగం మాట్లాడుతూ, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గొప్ప దార్శనికుడని అన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా అమలు చేసిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇందిరమ్మ ఇళ్ల వంటి సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేశాయని, ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. రైతన్నలకు బాసటగా నిలిచిన మహనీయుడు వైయస్సార్ అని కొనియాడారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి చరిత్రలో చెరగని ముద్ర వేసిందన్నారు. సాగునీటి రంగంలో ఆయన చేసిన కృషి కారణంగా వైయస్ రాజశేఖర్ రెడ్డిని 'అపర భగీరథుడు' గా ప్రజలు గుర్తుంచుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి, స



ర్పంచులు కల్లూరు బాపురెడ్డి, మామిళ్ల కిషన్, నాగేల్లి వెంకటరెడ్డి, చిర్రం నాగరాజు, జిల్లా నాయకులు ఎస్.కే. సాహెబ్, మర్రి శ్రీనివాస్ రెడ్డి, వంగ గిరిధర్ రెడ్డి, చెన్ని బాబు, గంట బుచ్చగౌడ్, వెంకటేష్ మూర్తి, అనవేని రవి, లక్ష్మారెడ్డి, కొండాపురం శ్రీనివాస్ రెడ్డి, గొల్లపల్లి మల్లేశం, మేడిపల్లి దేవానందం, నంది కిషన్, బండారి బాల్ రెడ్డి, తేజ శ్రీనివాస్, గుర్రాల రాజిరెడ్డి, రఫీక్, గంట అంజయ్య, రాజ్‌కుమార్, చంద్రారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సత్యనారాయణ, శ్రీపాల్ రెడ్డి, భాస్కర్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే వైఎస్సార్ లక్ష్యం

ఇల్లందలో ఘనంగా 17వ వర్ధంతి వేడుకలు

వాస్తవం : వర్ధన్నపేట

దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతి వేడుకలను వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఇల్లంద కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎద్దు రాజేంద్రప్రసాద్, వర్ధన్నపేట మండల అధ్యక్షుడు పోశాల వెంకన్నగౌడ్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని



అన్నారు. వైఎస్సార్ ఆశయాలు, ప్రజా సంక్షేమ విధానాలను కొనసాగిస్తూ ప్రజా సేవకు అంకితం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెపాక సమ్మయ్య, వార్డు మెంబర్ భాషబోయిన ప్రవీణ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు దుప్పెల్లి ఏలియా, పోశాల మధుకర్, సంగినేని రాజు, బూడిది శ్రీను, పొల్లపెల్లి శ్రీను, గద్దల శ్రీను, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్**

**రాష్ట్ర మహాసభల గోడ పత్రికలు ఆవిష్కరణ**

వాస్తవం : బెజ్జంకి

తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలు సెప్టెంబర్ 6 నుంచి 8 వరకు కరీంనగర్ లో జరిగే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టాపురం లక్ష్మణ్ పిలుపునిచ్చారు. బుధవారం బెజ్జంకి మండల కేంద్రంలోని కార్మికులతో కలిసి వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐటీయూసీ 1920 అక్టోబర్ 31న ఆవిర్భవించిందని నాటి నుంచి నేటి వరకు ఎన్నో పోరాటాలు త్యాగాలు చేసి 44 కార్మిక చట్టాలు సాధించిందని అన్నారు. దేశ స్వాతంత్ర ఉద్యమంలో కార్మికులను,కర్షకులను ఐక్యం చేసి పోరాటం చేసిందని,భారతదేశానికి పూర్తి స్వాతంత్రం కావాలని పోరాటం చేసిన ఏకైక కార్మిక సంఘం ఏఐటీయూసీ అని అన్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వం కార్మిక,కర్షక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని,కార్మిక వ్యతిరేక అయిన నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 44 కార్మిక చట్టాలను యథావిధిగా కొనసాగించాలని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలలో ప్రైవేటీకరణ ఎత్తివేయాలని, కనీస వేతనం 26000, సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ, గ్రాట్యుటీలపై సీలింగును వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి వీబీజీ రాంజీ పథకం తీసుకొచ్చి ఉపాధి హామీ కూలీలకు అనేక షరతులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తుందని ఆరోపించారు. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, హమాలి, భవన నిర్మాణ రంగం, ఆటో కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలకు ఏఐటియూసీ జాతీయ నాయకులు పాల్గొంటారని బెజ్జంకి మండల కార్మికులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పోతిరెడ్డి వెంకట్రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా నాయకులు పందుగ పరశురాములు, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి దొంతరవేణి మహేష్,రాములు, బాలయ్య, సమ్మయ్య, కొమురయ్య ,లచ్చయ్య,శీను, ప్రభాకర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి




**జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి నీరజ**

వాస్తవం : సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రజలందరు ఈ నెల 12న జరిగే లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకొని, కోర్టులో పెండింగ్ లో ఉన్న కేసులను పరిష్కరించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు పి నీరజ పిలుపునిచ్చారు.జిల్లా కోర్టు సముదాయంలో జిల్లాకు చెందిన న్యాయమూర్తులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, పోలీసు అధికారులతో బుధవారం సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా జడ్జి నీరజ మాట్లాడుతూ.... సాధ్యమైనంతవరకు ఎక్కువ కేసుల పరిష్కారం చేయాలని సూచించారు.పోలీసు అధికారులకు పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ సమావేశంలో పోక్సో కోర్టు న్యాయమూర్తి రాధిక జైస్వాల్, సీనియర్ సివిల్ జడ్జి, సిరిసిల్ల ఇంఛార్జి కార్యదర్శి పి లక్ష్మణాచారి, సీనియర్ సివిల్ జడ్జి, వేములవాడ అజయ్ కుమార్ జాదవ్, సిరిసిల్ల, వేములవాడ డీఎస్పీలు నాగేంద్రచారి,శ్రీనివాసులు,జూనియర్ సివిల్ జడ్జి కుమారి మేఘన, పోలీసు అధికారుల,కోర్టు మానిటరింగ్ పోలీసులు పాల్గొన్నారు.

# కాటన్ చీరల కార్మికుల, ఆసాముల సమ్మె

**మూతపడ్డ పరిశ్రమలు, నిలిచిపోయిన కాటన్ చీరల ఉత్పత్తి**

**కూలీ పెంచేందుకు ముందుకు రాని యజమానులు**

**కూలీ పెంచే వరకు సమ్మె కొనసాగుతుందికూలీ పెంచకుంటే**

**యజమానుల ఇళ్లను ముట్టడిస్తాం**

**సిఐటీయు పవర్ లూమ్ వర్కర్స్**

**యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ**

వాస్తవం : సిరిసిల్ల

సిరిసిల్లలో కాటన్ చీరలను నడిపిస్తున్న కార్మికుల, ఆసాముల కూలి పెంపు కొరకు చేస్తున్న సమ్మె బుధవారం మూడవ రోజు కొనసాగింది. ఈ రోజు సమ్మెలో భాగంగా సిరిసిల్ల పట్టణంలోని పలు ఏరియాలలో బైక్ ర్యాలీ ద్వారా సమ్మె ప్రచారం చేశారు.ఈ సందర్భంగా సిఐటియు పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ మాట్లాడుతూ... సిరిసిల్లలో కాటన్ చీరలను ఉత్పత్తి చేస్తున్న యజమానులు కార్మికుల ఆసాముల కూలీ ఒప్పంద గడువు ముగిసి రెండు సంవత్సరాలు దాటినా కూడా యజమానులు కూలీ పెంచకపోవడం వలన కార్మికులు , ఆసాములు శ్రమకు తగిన వేతనాలు రాక తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఇప్పటికైనా యజమానులు వెంటనే చర్చలు జరిపి కార్మికుల, ఆసాముల కష్టానికి తగిన వేతనం వచ్చే విధంగా 1 చీరకు కార్మికులకు రూ. 100 కూలి, ఆసాములకు రూ. 150 కూలి పెంచి ఇవ్వాలని, లేకుంటే సమ్మెను ఉధృతం చేస్తామని యజమానుల ఇండ్ల ముందు ధర్నా కార్యక్రమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు.గురువారం సమ్మె నాలుగవ రోజు సిరిసిల్ల కొత్త బస్టాండ్ నుండి నేతన్న విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో కార్మికులు, ఆసాములు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని, గురువారం ఉదయం 10 గంటల వరకు అందరు నెహ్రూ నగర్ అంబా భవాని ఫంక్షన్ హాల్ వద్దకు చేరుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఓద్నాల వీరేశం, నల్ల మార్కండేయులు, వెల్దండి మోహన్, వేముల చిరంజీవి, బొద్దుల లక్ష్మణ్, సామల నారాయణ, ఎస్. నగేష్, మంగళారపు మల్లేశం, అన్నల్ దాస్ పర్వ రాములు, తడుక బాలరాజు, కోమాకుల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.




# ఇల్లంద అయ్యప్ప ఆలయాన్ని పట్టించుకునే నాథుడే లేడా

**అభివృద్ధి కమిటీ ఏమైంది..? ఆలయ**

**నిర్వహణపై భక్తుల ఆవేదన**

**దీపం--నైవేద్యానికీ దిక్కులేని దుస్థితి**

**ఒంటరిగా మారుతున్న అయ్యప్ప ఆలయం**

వాస్తవం : వర్ధన్నపేట

ఆధ్యాత్మికతకు నిలయంగా, భక్తుల విశ్వాసానికి ప్రతీకగా ఉండాల్సిన ఇల్లంద అయ్యప్ప స్వామి ఆలయం నేడు నిర్లక్ష్యానికి గురవుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని అయ్యప్ప ఆలయం నిర్వహణపై సంబంధిత అధికారులు, ఆలయ అభివృద్ధి కమిటీ దృష్టి సారించడం లేదని స్థానిక భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అభివృద్ధి కమిటీ ఎక్కడ..?ఆలయ అభివృద్ధి, నిర్వహణ కోసం కమిటీ ఉన్నప్పటికీ దాని కార్యకలాపాలు ఏమిటన్నది భక్తుల్లో ప్రశ్నగా మారింది. ఆలయ పరిసరాల పరిశుభ్రత, మౌలిక వసతులు, నిత్య పూజలు, భక్తులకు అవసరమైన సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన బాధ్యత కమిటీపై ఉందని భక్తులు పేర్కొంటున్నారు.అయితే ప్రస్తుతం ఆలయం పట్ల సరైన పర్యవేక్షణ కొరవడిందని, సమస్యలను పట్టించుకునే వారు కరువయ్యారని స్థానికులు అంటున్నారు. కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు తరచూ ఆలయాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.దీపం--నైవేద్యానికీ దిక్కులేదా..? అయ్యప్ప స్వామి ఆలయంలో నిత్య పూజలు, దీపారాధన, నైవేద్యం వంటి కార్యక్రమాలు సక్రమంగా కొనసాగాల్సి ఉండగా, వాటి నిర్వహణపైనా భక్తుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఆలయంలో పూజా కార్యక్రమాలు క్రమం తప్పకుండా జరిగేలా శాశ్వతంగా పూజారి లేదా బాధ్యతాయుతమైన వ్యక్తిని ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు.భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చినప్పుడు ఆలయం సరైన నిర్వహణ లేక వెలవెలబోతున్న పరిస్థితి కనిపిస్తే బాధ కలుగుతోందని పలువురు అంటున్నారు.భక్తుల విశ్వాసానికి నిలయమైన ఆలయాన్ని కాపాడాలిగ్రామంలో అయ్యప్ప స్వామి ఆలయానికి ప్రత్యేక గుర్తింపు ఉందని, ఏటా అయ్యప్ప మాలధారణ సమయంలో భక్తులు పెద్ద సంఖ్యలో ఇక్కడికి వచ్చేలా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. ఆలయ ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచడం, విద్యుత్ వెలుగులు, తాగునీరు, పూజా సామగ్రి, భక్తులకు అవసరమైన ఇతర మౌలిక వసతులను మెరుగుపరచాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు.అయ్యప్ప ఆలయాన్ని ఇలా నిర్లక్ష్యం చేయడం సరికాదు..' అని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ వెంటనే సమావేశమై ప్రస్తుత పరిస్థితిపై సమీక్ష నిర్వహించి, అవసరమైన చర్యలకు కార్యాచరణ రూపొందించాలని కోరుతున్నారు.అధికారులు స్పందించాలి వర్ధన్నపేట మండలంలోని ఆలయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని ప్రజాప్రతినిధులు ఇటీవల పేర్కొన్న నేపథ్యంలో ఇల్లంద అయ్యప్ప ఆలయ పరిస్థితిపైనా దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ఆలయ అభివృద్ధి కమిటీ స్పందించి ఆలయానికి పూర్వ వైభవం తీసుకురావాలని అయ్యప్ప భక్తులు డిమాండ్ చేస్తున్నారు.



# నేత్రదానం ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన



వాస్తవం : వేములవాడ

వేములవాడ అర్బన్ అగ్రహారం గ్రామంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం నేత్ర దాన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటి సమస్యలు, వాటి నివారణ చర్యలు, కంటి ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహారం, నేత్ర దాన ప్రాముఖ్యత, నేత్ర దానం చేయడానికి అర్హులు , అనర్హులు, నేత్ర దాన విధి విధానం పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. నేత్రదాన సమ్మతి పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ క్రమంలో నేత్ర లోపం నివారణ అధికారి డాక్టర్ నయీమ్ జా, కళాశాల ప్రిన్సిపల్ రాజా గోపాల్, అధ్యాపకులు నళిని, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి



వాస్తవం : మాడుగులపల్లి

మండల పరిధిలోని తోపుచర్ల గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి కార్యక్రమాన్ని వల్లపుదాస్ యేసు, వల్లపుదాస్ దేవయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రజల సంక్షేమం కో సం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశా రని గుర్తు చేశారు. రైతులు, పేదలు, విద్యార్థులు, మహిళల సంక్షేమానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వల్లపు నరేష్, నన్నే పోయిన లింగయ్య, మీసాల నాగేందర్, వల్లపుదాస్ జనార్ధన్, వల్లపు కోటి, బొప్పని లక్ష్మయ్య, కనకయ్య, రాచూరి యాదయ్య, ఎల్లయ్య, మంగ నాగరాజు, రాచూరి సైదులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొని వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ఘనంగా నివాళులర్పించారు.

# పెద్ద ఎక్లారా గ్రామంలో మద్యపానం నిషేధం



## సర్పంచ్ మహేష్

వాస్తవం : మద్నూర్

కామారెడ్డి జిల్లా మండలం పెద్ద ఎక్లారా గ్రామంలో సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేయాలని గ్రామ పంచాయతీ తీర్మానించింది. గ్రామ సర్పంచ్ సోమవార్ మహేష్ ఆధ్వర్యంలో ఆగస్టు 15న జరిగిన గ్రామ సభలో పాలకవర్గం, ప్రజల ఆమోదంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు బుధవారం తెలిపారు. ఈ నిషేధం సెప్టెంబర్ 6 నుంచి అమల్లోకి వస్తుందన్నారు. మద్యం వల్ల కుటుంబాల్లో ఆర్థిక, ఆరోగ్య, సామాజిక సమస్యలు తలెత్తుతున్నాయని గ్రామ సభలో చర్చించి ఏకగ్రీవంగా తీర్మానించారు. గ్రామ పరిధిలో మద్యం అమ్మకాలు, అక్రమ విక్రయాలను నిషేధించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే పోలీసు, ఎక్సైజ్ శాఖలకు సమాచారం ఇచ్చివట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# హామీల అమలులో కాంగ్రెస్ ఘోర వైఫల్యం

## ప్రజలను వంచించిన ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు

## బీఆర్ఎస్ నాయకులు



వాస్తవం : భూపాలపల్లి

ఎన్నికల ముందు ఆరు గ్యారంటీలు, 420 హామీలు, 13 డిక్లరేషన్ల పేరుతో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 1,000 రోజులు పూర్తయినా అనేక హామీలను అమలు చేయకుండా ప్రజలను వంచిస్తోందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. కాంగ్రెస్ 1,000 రోజుల పాలనకు నిరసనగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బుధవారం భూపాలపల్లి అంబేద్కర్ చౌరస్తాలో సమరభేరి కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లోనూ నిరసనలు చేపట్టారు. భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ జయశంకర్ జిల్లా మాజీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆదేశాల మేరకు పార్టీ మాజీ మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో 420 అడుగుల ఫ్లెక్సీ ర్యాలీ, రాస్తారోకో, బాకీ కార్డుల పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, రైతు రుణమాఫీ, రైతుభరోసా, రైతుబీమా, రూ.500కే గ్యాస్ సిలిండర్, నిరుద్యోగులకు ఉద్యోగాలు, భృతి తదితర హామీలను ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. రైతులకు రూ.41 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పి అరకొరగా అమలు చేశారని ఆరోపించారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, బీమా సౌకర్యం కల్పిస్తామని ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చలేదన్నారు. హామీలను తక్షణమే అమలు చేయాలని, లేకపోతే దశలవారీగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సెప్టెంబర్ 8 వరకు పార్టీ పిలుపు మేరకు వివిధ నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ప్రజలు, మీడియా సహకారంతో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని, బీఆర్ఎస్‌ను బలోపేతం చేసి కేసీఆర్ నాయకత్వాన్ని తిరిగి తీసుకురావడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

# వైఎస్సార్ అడుగుజాడల్లో నడుద్దాం

## ప్రజా హృదయాల్లో చెరగని ముద్ర వైఎస్సార్

## మండల అధ్యక్షుడు బండి శ్రీనివాస్ గౌడ్



వాస్తవం : మద్దూరు

దూళిమిట్ట మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి నివాళులు మహానేత దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని దూళిమిట్ట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి టీపీసీసీ కార్యదర్శి, మాజీ జడ్పీటీసీ గిరికొండల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైఎస్సార్ పేదలు, రైతులు, విద్యార్థులు, మహిళలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగించారని కొనియాడారు. ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకొని వారి జీవితాల్లో మార్పు తీసుకురావాలనే సంకల్పంతో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, పేదలకు గృహ నిర్మాణం, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి లక్షలాది కుటుంబాలకు వైఎస్సార్ అండగా నిలిచారని అన్నారు. పేదలు, రైతులు , విద్యార్థులు, మహిళలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. వైఎస్సార్ భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ప్రజల కోసం చేసిన సేవలు ఎప్పటికీ ప్రజల హృదయాల్లో నిలిచిపోతాయని బండి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ప్రజా సంక్షేమానికి వైఎస్సార్ చూపిన మార్గం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దూళిమిట్ట సర్పంచ్ లీలా జగన్మోహన్ రెడ్డి, ఉప సర్పంచులు తుశా లపురం రాజు, తోర్నాల ఆకుల రాజు, మాజీ సర్పంచ్ పరశురాములు, మండల ఉపాధ్యక్షులు మంద శ్రీనివాస్, గంగాధర్, గ్రామ శాఖ అధ్యక్షులు చెప్పాల అనిల్, జాటోదు వినోద్, కొలిపాక ఉపేందర్, పేరం రాజు, బందారం సాగర్ గౌడ్, బండి కృష్ణ గౌడ్, జితేందర్, సోషల్ మీడియా కన్వీనర్ పాలడుగుల రాకేష్, మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ గుంటుపల్లి మల్లేష్, దూళిమిట్ట యూత్ అధ్యక్షుడు బాబు తదితర మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వైఎస్సార్‌కు ఘనంగా నివాళులర్పించారు.

# బిసి ఎస్సి ఎస్టి జేఏసీ మండల కార్యవర్గం ఎన్నిక



వాస్తవం : లక్ష్మణ చందా

బుధవారం మండల కేంద్రంలో బీసీ ఎస్సీ ఎస్టీ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జేఏసీ జిల్లా అధ్యక్షులు యాటకారి సాయన్న మాట్లాడుతూ బీసీలకు 50 శాతం, ఎస్సీలకు 20 శాతం, ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్లు, బీసీలకు రక్షణ చట్టాల కోసం ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. బీసీ ఎస్సీ ఎస్టీల్లోని యువత రాజకీయ చైతన్యం కానిది దేశం దిగజారి పోతుందని గుర్తు చేశారు. అత్యధిక జనాభా గల కులాలు దేశాన్ని అభివృద్ధి చేయడానికి అత్యున్నత పదవులు సాధించాలన్నారు. 90 శాతం ఉన్న బి సి ఎస్ టి ఎస్సీ లు సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో వీరికి సమానత్వం కల్పించడమే ఈ జేఏసీ ముఖ్య ఉద్దేశమని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర కమిటీ సభ్యులు రామగిరి రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి ముద్రబోయిన వినేష్, జిల్లా కార్యదర్శి కల్లూరు సుధాకర్, సోషల్ మీడియా ఇన్చార్జ్ బొజ్జ అశోక్ భీమేష్, బోడ గంగాధర్ యాదవ్, మేకల శివరాజ్ తదితరులు పాల్గొన్నారు. మండల అధ్యక్షులుగా బర్మ శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా న్యారడి రాము, చింతల ప్రవీణ్, ప్రధాన కార్యదర్శిగా గురిజాల బ్రహ్మయ్య, కార్యదర్శులుగా పెసరి శరత్, దేశెట్టి వెంకట్, ప్రచార కార్యదర్శిగా కర్రోళ్ల ప్రవీణ్ యాదవ్, గౌరవ సలహాదారులుగా బోడ గంగాధర్ యాదవులను ఎన్నుకున్నారు.

# ఎక్స్ టర్నల్ వాల్యుయేషన్‌పై ప్రభుత్వం, విద్యాశాఖ పునరాలోచించాలి

### జిల్లాలో ప్రాథమిక పాఠశాలల్లో ఎస్‌జీటీ ఉపాధ్యాయుల కొరత తీవ్రం

### టీఆర్‌టీఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్

వాస్తవం : సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బుధవారం వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో టీఆర్‌టీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీఆర్‌టీఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్నగారి నారాయణ లు మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించే సమ్మేటివ్ అసెస్‌మెంట్ పరీక్షల జవాబు పత్రాలకు ఎక్స్ టర్నల్ మూల్యాంకనం చేపట్టాలనే నిర్ణయంపై ప్రభుత్వం, పాఠశాల విద్యాశాఖ పునరాలోచించాలని కోరారు. నిరంతర సమగ్ర మూల్యాంకనం విధానానికి భిన్నంగా ఎక్స్ టర్నల్ మూల్యాంకనాన్ని ప్రవేశపెట్టడం వల్ల విద్యార్థులపై అదనపు ఒత్తిడి పెరిగే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. విద్యార్థుల సమగ్ర వికాసం, ఒత్తిడి లేని అభ్యసనాన్ని లక్ష్యంగా పెట్టుకుని రూపొందించిన విధానాల్లో మార్పు



లు చేసేటప్పుడు విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాలు, నిపుణులతో సమగ్రంగా చర్చించిన అనంతరం నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. శాస్త్రీయత లేని నిర్ణయాలు వద్దని సమ్మేటివ్ అసెస్‌మెంట్ పరీక్షలకు ఎక్స్ టర్నల్ వాల్యుయేషన్ ప్రవేశపెడుతూ జారీ చేసిన ఉత్తర్వుల్లో తగిన శాస్త్రీయత, సమగ్ర అధ్యయనం కనిపించడం లేదని నాయకులు విమర్శించారు. ఇంత కీలకమైన విధానపరమైన నిర్ణయాన్ని ఏకపక్షంగా కాకుండా నిపుణుల కమిటీ సిఫారసులు, క్షేత్రస్థాయి పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని అమలు చేయాలని కోరారు. ఎక్స్ టర్నల్ వాల్యుయేషన్ వల్ల పాఠశాల విద్యారంగానికి, ముఖ్యంగా విద్యార్థులకు కలిగే అదనపు ప్రయోజనాలు ఏమిటో ప్రభుత్వం స్పష్టంగా వెల్లడించాలని వారు ప్రశ్నించారు. ఈ విధానం వల్ల ప్రభుత్వంపై రూ. 10 కోట్లకు పైగా అదనపు ఆర్థిక భారం పడటంతో పాటు, విలువైన ఉపాధ్యాయుల బోధనా సమయం వృథా అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో ఎస్‌జీటీ కొరత రాష్ట్రంలోని అనేక ప్రాథమిక పాఠశాలల్లో ఎస్‌జీటీ ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని, రాజన్న సిరిసిల్ల జిల్లాలోనూ ఇదే పరిస్థితి నెలకొని ఉందని వారు తెలిపారు. అనేక పాఠశాలలు ఒకే ఉపాధ్యాయుడితో కొనసాగుతున్నాయని, ఒక ఉపాధ్యాయుడు అనేక సబ్జెక్టులను బోధించాల్సిన పరిస్థితి ఏర్పడటం బాధాకరమన్నారు. ఉపాధ్యాయుల కొరతతో సతమతమవుతున్న పాఠశాలల్లో ఎక్స్ టర్నల్ వాల్యుయేషన్ కోసం అదనంగా ఉపాధ్యాయులను ఎక్కడి నుంచి కేటాయిస్తారని వారు ప్రశ్నించారు. ముందుగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి, విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌టీఎఫ్ సిరిసిల్ల మండల అధ్యక్షులు పోతుగంటి రమేష్, మండల ప్రధాన కార్యదర్శి పెరుకు వెంకటేశ్వరరావు, జిల్లా కౌన్సిలర్ భూస చంద్రశేఖర్, సీనియర్ టీఆర్‌టీఎఫ్ నాయకు లు లెక్క లక్ష్మీరాజం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బుధవారం డాక్టర్ జి ఏంజెలా ఆల్బ్రెడ్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న సేవలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ప్రతిరోజు వందకు పైగా ఓపి ఉండడంతో మండల వైద్యాధికారి వేణుమాధవ్ ను అభినందించారు. ఆసుపత్రిలో ల్యాబ్ రక్త పరీక్షల వివరాలను. మందుల పంపిణీ వివరాలను స్వయంగా పరిశీలించారు. సబ్ సెంటర్ లో జరుగుతున్న వివెహెచ్ఎస్ఎన్ డి కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ సంపత్, వైద్య అధికారి వేణుమాధవ్, ఆయుష్ వైద్యాధికారిని కృష్ణవేణి, సిహెచ్‌ఓ శశికళ సూపర్ వైజర్ అంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైయస్ఆర్ ఘన వర్ధంతి

వాస్తవం : చందుర్తి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి కార్యక్రమాన్ని చందుర్తి మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ బస్టాండ్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు గొట్టె ప్రభాకర్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్ర ఫోటోకు పూలదండలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా గొట్టె ప్రభాకర్ మాట్లాడుతూ....వైఎస్ఆర్ ప్రజల స్థితిగతులను పాదయాత్రతో సేకరించి ముఖ్యమంత్రి అధికారంలోకి రాగానే వారికి ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేశారని, చందుర్తి మండలం మల్యాల గ్రామంలో ప్రజా ప్రస్థాపన బహిరంగ సభలో 2003 లో జలయజ్ఞం, ఉచిత విద్యుత్, అంబులెన్స్ లు, ఫీజు రియంబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ, పెన్షన్, పూర్తిస్థాయి రుణమాఫీ అమలు చేసిన మహానీయులు వైయస్ రాజశేఖరరెడ్డి కే దక్కిందని, భౌతికంగా లేకున్నా ప్రజల మనసులో ఉన్నారని అన్నారు. అదే స్ఫూర్తితో ప్రజలు



ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి చింతపంటి రామస్వామి, యూత్ కాంగ్రెస్ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి న్యాత నవీన్, పార్టీ నాయకులు వెల్పుల దేవస్వామి, పులి సత్యం గౌడ్, ధర్మపురి శ్రీనివాస్, దూది శ్రీనివాస్ రెడ్డి, అజయ్ కుమార్, ఆదిత్య, గసిగంటి శ్రీనివాస్,సంతపురి బాల్ రెడ్డి, నాగరాజు, ఇసరి శ్రీనివాస్, వెంకన్న, నారాయణ, నరేష్, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుక




వాస్తవం : తిరుమలగిరి

తిరుమలగిరి మండలకేంద్రం లోని తెలంగాణ చౌరస్తా లో జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకను జనసేన పార్టీ తిరుమలగిరి మండల కమిటీ ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి జనసేన పార్టీ ఇంచార్జ్ సిరుపంగి అరవింద్ కుమార్, తుంగతుర్తి జనసేన నాయకులు పత్తేపురం అరుణ్, బొడ సాయి, యాకస్వామి, సన్నీ, సోహాన్, బన్నీ, అఖిల్, ఛత్రపతి, గణేష్, అజయ్, చరణ్, అనిల్, వెంకన్న, శివ, శోభన్ తదితలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వెయ్యి రోజుల దగా పాలనపై మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ ఫైర్

### తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో కదం తొక్కిన గులాబీ సైనికులు

వాస్తవం : తిరుమలగిరి

తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు భారీ బహిరంగ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ మాట్లాడుతూ తాను పదేళ్ల ఎమ్మెల్యే కాలంలో రూ. 10 లక్షల ఇసుక మాఫియా చేసినట్లు రుజువు చేస్తే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటానన్నారు. రాష్ట్రంలో ఒక గుంపు మేస్త్రి పాలన చేస్తున్నాడని అన్నారు. ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని యావత్ తెలంగాణ చరిత్రలో రేవంత్ రెడ్డి చెత్త సీఎంగా మిగిలిపోతాడని ఎద్దేవా చేసారు. కేసీఆర్ కాలి గోటికి కూడా సరిపోని రేవంత్ రెడ్డి అడ్డగోలిగా మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. ఖబడ్దార్ రేవంత్ రెడ్డి కేసీఆర్ గురించి మాట్లాడితే ప్రజలు బుద్దిచెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని హెచ్చరించారు. సాగర్ నీళ్లు ఆంధ్రోళ్లు దోచుకొని పోతుంటే నోరు మెదపని దద్దమ్మ సీఎం రేవంత్ రెడ్డి అని మండిపడ్డారు. నీళ్ల దొంగ చంద్రబాబు, రేవంత్ రెడ్డి చీకటి ఒప్పందంలో భాగంగానే సాగర్ నీళ్లు దోచుకొని ఆంధ్రకు తరలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం చేస్తోందన్నారు. రేవంత్ రెడ్డి



అన్నదమ్ములకు, కుటుంబానికి ఏ పదవి లో ఉన్నారని వారికి సెక్యూరిటీ ఇస్తున్నారని ప్రశ్నించారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి తన కుర్చీని కాపాడుకోవడం కోసం ప్రజలకిచ్చి న హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీచిర్పెర్సన్ గుజ్జ దీపికా యుగంధర్ రావు, రాష్ట్ర నాయకులు నేవూరి ధర్మేందర్ రెడ్డి, తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీ నర్సింహా రెడ్డి, మండల పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# వేధించి పీడించడమే వెయ్యి రోజుల పాలన : పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

వాస్తవం : రాజేంద్రనగర్

రాష్ట్ర ప్రజలను నిరుపేదలను వేధించి పీడించడమే కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలన అని రాజేంద్రనగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు చేశారు. బుధవారం బిఆర్ఎస్ సమరభేరీలో భాగంగా మణికొండ, నెక్నాంపూర్ మున్సిపల్ డివిజన్లలో పరిష్కారం కాని ప్రజా సమస్యలపై ఆయన చార్జిషీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనలో ప్రజల రోదనలు, పేదల ఆర్తనాదాలు మిన్నంటాయని అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తూ రాష్ట్రంలో సర్వభ్రష్ట పాలన కొనసాగుతుందని మండిపడ్డారు. స్థానిక సమస్యలైన పుప్పాలగూడ అంబేద్కర్ భవన్, స్మశాన వాటిక రహదారి, బుల్కాపూర్ నాలా, మున్సిపల్ భవనం, క్రికెట్




గ్రౌండ్ నిర్మాణ నిధుల విడుదల, ఇతర అపరిస్కృత సమస్యలపై ప్రజల సమక్షంలో చార్జిషీట్ విడుదల చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సీతారాం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కాశిబుగ్గలో ఘనంగా పోచమ్మ తల్లి బోనాల జాతర

## బోనం ఎత్తిన ఎర్రబెల్లి ప్రదీప్ రావు

వాస్తవం : వరంగల్ ప్రతినిధి

వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలోని కాశిబుగ్గలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన శ్రీ పోచమ్మ తల్లి బోనాల జాతర అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ జాతరకు బీజేపీ రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా పోచమ్మ తల్లి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన, అనంతరం భక్తులతో కలిసి బోనం ఎత్తి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీక అని అన్నారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని పోచమ్మ తల్లిని ప్రార్థించినట్లు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. జాతరను విజయవ



ంతం చేయడంలో కాశిబుగ్గ ముదిరాజ్ సంఘం కీలక పాత్ర పోషించింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ముదిరాజ్ సంఘం నాయకులు భయ్యా స్వామి, బీజేపీ నాయకులు రత్నం కృష్ణ కిషోర్, జూలూరి నైనేష్, గొడిశాల కార్తీక్ గౌడ్, బీజేపీ కార్యకర్తలు, మహిళలు, యువత మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# భీమేశ్వర స్వామి ఆలయంలో దేవాదాయ శాఖ ఇంచార్జి ప్రిన్సిపల్ సెక్రటరీ పూజలు

## ప్రత్యేక పూజలు చేసిన సీఎం ఓఎస్డీ, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్

వాస్తవం : వేములవాడ

వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో దేవాదాయ శాఖ ఇంచార్జి ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ సీ హెచ్ హనుమంతరావు, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. భీమేశ్వర స్వామి, గాయత్రి మాత, ఆంజనేయ స్వామికి వారు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దేవాదాయ శాఖ కమిషనర్ సీహెచ్ హనుమంతరావు, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, సీఎం ఓఎస్డీ శ్రీనివాసు



లుకు ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి.. ఆశీర్వచనం అందించారు. అంతకుముందు దేవాదాయ శాఖ ఇంచార్జి ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్, సీఎం ఓఎస్డీకి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె పూల మొక్కలు అందజేసి స్వాగతం పలికారు.

# బాకీ కార్డులను పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే పి.విష్ణువర్ధన్ రెడ్డి

వాస్తవం : జూబ్లీహిల్స్

కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల(1000) విఫల పాలనపై సెప్టెంబర్ 1 వ తేదీ నుండి 8 వ తేదీ వరకు జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో నిర్వహించనున్న నిరసన కార్యక్రమాల లో భాగంగా బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసుఫ్ గూడా చౌరస్తా లో జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే పి .విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైన 6 గ్యారంటీల పైన బాకీ కార్డులు ను పంపిణీ చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్ (యూసఫ్ గూడా డివిజన్ )తో పాటు దేదీప్య (వెంగల్ రావు నగర్ డివిజన్) డివిజన్ అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు



# కాంగ్రెస్ హామీలపై టీఆర్ఎస్ భారీ నిరసన ర్యాలీ



## 420 మీటర్ల బ్యానర్‌తో ర్యాలీ

వాస్తవం : అందోల్

కాంగ్రెస్ నెరవేర్చని హామీలలను నిరసిస్తూ అందోల్ టిఆర్ఎస్ హయంలో జోగిపేటలో భారీ ర్యాలీ నిర్వహించారు. 420 మీటర్ల భారీ బ్యానర్ తోవే లా ది మంది హాజరు కాగా మండలంలోని దాకూర్ పత్తు రైస్ మిల్ నుండి ప్రారంభమైన ర్యాలీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఫ్లా కార్డ్స్ పట్టుకొని ర్యాలీలో పాల్గొన్నారు. జోగిపేటలోని బెల్లం గాని, క్లాక్ టవర్ ,గాని చౌరస్తా, బసవేశ్వర విగ్రహం, అంబేద్కర్ స్టార్చ్ మీదుగా వాసవి కళ్యాణ మండపం చేరుకొని అక్కడ సమావేశమయ్యారు. ఇందులో అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో వెయ్యి అబద్దాలతో కాలం గడుపుతుంది అన్నారు. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జైపాల్రెడ్డి, సీనియర్ నాయకులు అన్ని మండలాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలు, డ్రగ్స్ పట్ల విద్యార్థులు అప్రమత్తంగా వ్యవహరించాలి



## చందుర్తి ఎస్ ఐ జిల్లెల్ల రమేష్

వాస్తవం : చందుర్తి

సైబర్ మోసాలు, డ్రగ్స్ పట్ల, ఆన్ లైన్ బెట్టింగ్ లపై విద్యార్థులు అప్రమత్తంగా వ్యవహరించాలని చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్ సూచించారు. చందుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. సెల్ ఫోన్ లకు దూరంగా ఉంటూ చదువులపై శ్రద్ధ వహించి ప్రతిభ చూపించి ఉన్నత సాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. సైబర్, డ్రగ్స్ లపై ఇలాంటి అనుమానాలు ఉంటే 100,1930 లకు సమాచారం అందించాలని, గోప్యంగా వ్యవహరిస్తామని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం విజయలక్ష్మి, ఎఎస్ఐ సతీష్, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎలాంటి టెండర్ లేకుండానే క్యాంటీన్ నిర్వహణ?

ఖని సిమ్స్ మెడికల్ కళాశాలలో నిబంధనలకు విరుద్ధంగా ఆంధ్ర కాంట్రాక్టర్‌కు అప్పగింత?

అసలు మెడికల్ కళాశాల ప్రభుత్వానిదా లేక ముఖ్య అధికారిదా?

స్థానిక నిరుద్యోగులకు అవకాశం ఇవ్వాలి

మద్దెల దినేష్ డిమాండ్



వాస్తవం : గోదావరిఖని

సింగరేణి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఖని సిమ్స్) మెడికల్ కళాశాలలో క్యాంటీన్ నిర్వహణను ఎలాంటి టెండర్ ప్రక్రియ లేకుండానే ఓ కాంట్రాక్టర్‌కు అప్పగించడంపై అనేక అనుమానాలు, ఆరోపణలు వ్యక్తమవుతున్నాయని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ తెలిపారు.కళాశాల ప్రారంభమై సుమారు నాలుగు సంవత్సరాలు గడిచినా క్యాంటీన్ నిర్వహణ కోసం స్థానిక నిరుద్యోగులకు అవకాశం కల్పించలేదని, తాజాగా సుమారు పది రోజుల క్రితం కళాశాల నిర్మాణ పనులు చేపట్టిన ఓ కాంట్రాక్టర్‌కు క్యాంటీన్ నిర్వహణ బాధ్యతలు అప్పగించినట్లు ఆయన ఆరోపించారు.క్యాంటీన్ నిర్వహణ కోసం గతంలో ఎలాంటి బహిరంగ టెండర్లు పిలవకపోవడం, స్థానిక నిరుద్యోగులకు సమాచారం ఇవ్వకుండానే క్యాంటీన్ ప్రారంభించడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. ఈ వ్యవహారంలో రూ.10 లక్షలు చేతులు మారినట్లు ప్రచారం జరుగుతోందని ఈ ఆరోపణలపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు.స్థానిక నిరుద్యోగ యువత క్యాంటీన్ నిర్వహణ కోసం నాలుగు సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నప్పటికీ వారికి అవకాశం ఇవ్వకుండా ఇతర ప్రాంతానికి చెందిన ఆంధ్ర కాంట్రాక్టర్‌కు బాధ్యతలు అప్పగించడం అన్యాయమని వారు అగ్రహం వ్యక్తం చేసారు.ప్రస్తుతం క్యాంటీన్‌లో విద్యార్థుల కోసం టీ, కాఫీ, స్నాక్స్ తదితర వస్తువులు విక్రయిస్తున్నారని, ప్రభుత్వ ఆధీనంలోని వైద్య కళాశాలలో క్యాంటీన్ నిర్వహణకు సంబంధించిన టెండర్ నిబంధనలు ఆదాయ వనరులు ఒప్పంద వివరాలను బహిరంగపరచాలని డిమాండ్ చేసారు.ఎలాంటి టెండర్ లేకుండా క్యాంటీన్ నిర్వహణ అప్పగించడానికి కారణాలు ఏమిటి? ఐదు సంవత్సరాల నిర్వహణకు ఒప్పందం కుదిరిందా? కుదిరితే ఏ నిబంధనల ప్రకారం కుదిరింది? ప్రభుత్వానికి వచ్చే ఆదాయం ఎంత? అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాలని మద్దెల దినేష్ డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా క్యాంటీన్ నిర్వహణ జరుగుతున్నట్లు నిర్ధారణ అయితే వెంటనే ప్రస్తుత నిర్వహణను నిలిపివేసి పారదర్శకమైన టెండర్ ప్రక్రియ నిర్వహించి స్థానిక నిరుద్యోగ యువతకు అవకాశం కల్పించాలని కోరారు.అలాగే క్యాంటీన్ కేటాయింపుపై వచ్చిన రూ.10 లక్షల ఆరోపణలపై జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణకు ఆదేశించాలని వైద్య విద్యా శాఖ మంత్రి, ఉన్నతాధికారులు కూడా స్పందించి వాస్తవాలను వెలుగులోకి తేవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో అన్ని వ్యవహారాలు నిబంధనల ప్రకారం పారదర్శకంగా జరగాలని, అధికారులు తమ ఇష్టానుసారంగా నిర్ణయాలు తీసుకోకుండా ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలని మద్దెల దినేష్ డిమాండ్ చేసారు.ఇట్టి విషయంపై వైద్య శాఖ మంత్రికి కూడా ఫిర్యాదు చేశామని వారు తెలిపారు.

# పేదల గుండెల్లో చిరస్థాయిగా వైఎస్సార్

ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

వాస్తవం : హన్మకొండ

దివంగత మాజీ ముఖ్యమంత్రి, డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి 17వ వర్ధంతి సందర్భంగా హన్మకొండలోని డీసీసీ భవన్‌లో బుధవారం ఘనంగా నివాళి కార్యక్రమం జరిగింది. జిల్లా అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డితో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, జలయజ్ఞం, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి ఎన్నో పథకాలతో బడి ఈడు పిల్లల నుండి పండు ముసలి వారి వరకు అందరికీ సంక్షేమ సారథిగా నిలిచిన మహనీయుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు.భౌతికంగా ఆయన దూరమైనా,తను ప్రవేశపెట్టిన పథకాల ద్వారా లబ్ది పొందిన ప్రతి ఒక్కరి చిరునవ్వులో వైఎస్సార్ ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచి ఉంటారని, అందరి హృదయాలు గెలిచిన మహనేత వైఎస్సార్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో చైర్మన్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, జిల్లా సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్ కృషితో రూ .కోటి నిధులతో బీటీ రోడ్డు మంజూరు

దుబ్బ తండా-గండిపల్లి సీమార్ రహదారి పనులు ప్రారంభం

వాస్తవం : మద్దూరు

దూళ్మిట్ట మండలంలోని దుబ్బ తండా గ్రామపంచాయతీ పరిధిలోని దుబ్బ తండా నుంచి గండిపల్లి సీమార్ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి దాదాపు రూ.కోటి నిధులు మంజూరయ్యాయి. ఎన్నో ఏళ్లుగా అధ్వానంగా ఉన్న రహదారితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ సమస్యను దుబ్బ తండా సర్పంచ్ పాల్యు రమేష్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే, జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సహకారంతో ఐటీడీఏ ద్వారా నిధులు మంజూరు చేయించి రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. బుధవారం సర్పంచ్ పాల్యు రమేష్ పనులను ప్రారంభించారు. రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్, కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ పాల్యు శ్రీనివాస్, వార్డు సభ్యులు జాటోత్ రవి, రమేష్, మోతీరాం, జాటోత్ సుమన్, జాటోత్ రామ, మాజీ వార్డు సభ్యుడు బానోత్ సీతారాం తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు యూనిఫాంలు పంపిణీ



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం సనుగుల గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచిత యూనిఫాం లను ప్రధానోపాధ్యాయులు ముఖేష్ కటుకూరి బుధవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ముఖేష్ మాట్లాడుతూ.... ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా తీసుకుని నూతన ఒరవడిని సృష్టించే విదంగా దుస్తుల రంగు మన్నిక రెండింటి కలయికను జోడించి విద్యార్థులకు అందిస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మేకల పద్మ, కోరెపు శ్రీనివాస్, నాతరి నాగమణి, చింతల హరిష్మ, దుంపెట మమత, ఎగోళం మాధవి పాల్గొన్నారు.

# స్వర్గీయ దివంగత మాజీ ముఖ్యమంత్రి



## వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి

వాస్తవం : వేములవాడ

స్వర్గీయ దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్ ఆర్‌కి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూమ్ మధు, మార్కెట్ చైర్మన్ రొండి రాజు, ఆత్మ కమిటీ చైర్మన్ ముకుంద రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యేకు జన్మదిన



## శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నాయకులు

వాస్తవం : రాజేంద్రనగర్

చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాసరెడ్డి చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నంకు బుధవారం ఆయన నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీ తోపాటు బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మా

# బీఆర్ఎస్ పాలనంతా దోపిడీనే

## ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు

**వాస్తవం : అడ్డగూడూరు**

బిఆర్ఎస్ పాలనలో దోచుకునే తప్ప నాయకులు చేసింది ఏమీ లేదని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి విమర్శించారు. బుధవారం దివంగత మాజీ ముఖ్యమంత్రి, డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించి, వైఎస్సార్ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నర్సిరెడ్డి మాట్లాడుతూ..... వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, పేద ప్రజల కోసం చేపట్టిన కార్యక్రమాలు నేటికీ ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. ఆయన సేవలను స్మరించుకుంటూ "జోహార్ వైఎస్సార్.. జోహార్ రాజన్న" అంటూ నినాదాలు చేశారు. ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి తట్టుకోలేక బీఆర్ఎస్ నేతలు దుష్ప్రచారం



చేస్తున్నారని మండిపడ్డారు. నియోజకవర్గ అభివృద్ధిని మరిచి డబ్బులు దోచుకున్నారే తప్ప వాళ్ళు చేసిన అభివృద్ధి ఏమిటో చూపించాలని ప్రశ్నించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని, నేడు ప్రజా ప్రభుత్వంలో నియోజకవర్గంలోని ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాల నిర్మిస్తూ అద్భుతంగా పాలన సాగిస్తూ ముందుకు సాగుతుందని తెలిపారు. మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీ లేని రుణాలను అందిస్తుందని పేర్కొన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాలను అమలు చేసిందని తెలిపారు. వెయ్యి రోజుల్లో ఒక్క రోజు కూడా అసెంబ్లీలో అడుగుపెట్టకుండా జీతం తీసుకుంటున్న బీఆర్ఎస్ ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల్లో ఉండి కొట్లాడాల్సిన ప్రతిపక్ష నేత ఫామ్ హౌస్ లో ఉండి జీతం తీసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్లలో కేసీఆర్ కుటుంబం తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకున్నారు తప్ప చేసిన అభివృద్ధి ఏంటో ప్రజలకు చూపించాలని అన్నారు. బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ నాయకులపై నోటికి వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీ నిమ్మనగోటి జోజి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాశం సత్యనారాయణ, కడారి రమేష్, పూలపల్లి సోమిరెడ్డి, గూడెపు పాండు, వల్లంబట్ల రవీందర్ రావు, బొమ్మగాని లక్ష్మయ్య,చేడే మహేందర్, చిత్తలూరి సోమన్న, సర్పంచులు శ్రీకాంత్ యాదవ్, చిత్తలూరి సోమనారాయణ, చెడే అంబేద్కర్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మందుల వెంకటేష్, మారిశెట్టి మల్లేష్, పూలపెల్లి రాజశేఖర్ రెడ్డి, సందీప్ రెడ్డి, ఉపసర్పంచులు, వార్డ్ మెంబర్లు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ అభివృద్ధి పనులు శరవేగంగా పూర్తి చేయాలి

## ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అధికారులతో సమీక్ష

**వాస్తవం : వేములవాడ**

శ్రీ రాజరాజేశ్వర స్వామి (రాజన్న) ఆలయ అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేసి భక్తులకు మెరుగైన వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ అభివృద్ధి పనులను దేవాదాయ శాఖ ఇంచార్జి ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ హనుమంతరావు, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ, వివిధ శాఖల అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. క్షేత్రస్థాయిలో ప్రతి పనిని పరిశీలించి.. వివరాలు అడిగి తెలుసుకున్నారు. 80 ఫీట్ల రోడ్డు విస్తరణ, బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనులపై ఆరా తీశారు. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడు తూ.. ఆగమ శాస్త్రానికి అనుగుణంగా ఆలయ అభివృద్ధి చేపట్టడంతో పాటు ఇటీవల శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ జ గద్గురు విధూశేఖర భారతి స్వామివారి సూచనలు, సలహాల ను పరిగణనలోకి తీసుకొని పనులను ముందుకు తీసుకెళ్లా లని అధికారులకు సూచించారు. భవిష్యత్‌లో ఎలాంటి ఇబ్బం దులు తలెత్తకుండా అవసరమైన అదనపు వసతులు, ఇతర అంశాలపై క్షుణ్ణంగా చర్చించామని పేర్కొన్నారు.ఇప్పటికే మంజూరై, టెండర్లు పూర్తయిన పనులతో పాటు తాజాగా మంజూరైన రూ.99.40 కోట్ల పనులపై చర్చించామని, ప్రతి పనికి సంబంధించిన టెండర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని నిర్ణ యించామని తెలిపారు.పనులను డే అండ్ నైట్ కొనసాగిస్తూ వేగంగా పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశామని వెల్లడించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పనుల పురోగతిని సమీక్షించడం, ప్రతి నెలా ఒకసారి క్షేత్రస్థాయిలో ప్రత్యక్ష సమీక్ష సమావేశం నిర్వహించడం ద్వారా పనులను నిరంతరం పర్యవేక్షణ చేస్తామని తెలిపారు. తెలంగాణలోని ప్రాచీన దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, బాసర నుంచి భద్రాచలం వరకు ఆలయాల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోందని అధికారులు తెలిపారు. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల కోసం రూ.1,000 కోట్లు కేటాయించగా, ఇప్పటికే రూ.300 కోట్లు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. పేదల పెన్నిధిగా, భక్తుల కొంగుబంగారంగా పేరుగాంచిన వేములవాడ రాజన్న ఆలయాన్ని అన్ని హంగులతో అభివృద్ధి చేసి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను వేగవంతం చేసి, వీలైనంత త్వరగా భక్తులకు అందుబాటులో కి తీసుకురావడానికి సమన్వయంతో పనిచేయాలని సూచించారు.రాజన్న ఆలయ అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని దేవాదాయ శాఖ ఇంచార్జి ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ హనుమంతరావు తెలిపారు.దాదాపు 3 నుంచి 4 గంటల పాటు రాజన్న ఆలయ విస్తరణ అభివృద్ధి పనులను పరిశీలించి, పనుల పురోగతి, నాణ్యత, భవిష్యత్‌లో చేపట్టాల్సిన మార్పులు, మౌలిక వసతులపై చర్చించామని తెలిపారు.ప్రస్తుతం రూ.76 కోట్లతో చేపడుతున్న అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని, అలాగే రూ.35 కోట్లతో అన్నదాన సత్రం పనులు కూడా వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. మరోవైపు రూ.99.40 కోట్లతో చేపట్టాల్సిన పనులు టెండర్ దశలో ఉన్నాయని, వాటికి నిర్దిష్ట గడువులు విధించి త్వరితగతిన పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.ఆలయ అభివృద్ధిలో భాగంగా మౌలిక వసతులు, కళాకృతులు, నిర్మాణాలపై చర్చించామని వివరించారు. బద్ది పోచమ్మ ఆలయం తదితర అభివృద్ధి అంశాలపై కూడా చర్చించామని తెలిపారు. ఈ అంశాలపై హైదరాబాద్‌లో మరోసారి అన్ని శాఖల ఉన్నతాధికారులతో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు సమక్షంలో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. వీటీ ఏడీ ఏ వైస్ చైర్మన్ హోదాలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రతి శుక్రవారం కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆలయ అభివృద్ధి పనులను స్వయంగా పర్యవేక్షిస్తూ, తరచూ క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అవసరమైన జీవోలు, ఉత్తర్వులు తీసుకురావడంలో చొరవ చూపుతున్నారని తెలిపారు.భవిష్యత్‌లో వేములవాడ రాజన్న ఆలయం అద్భుతమైన కళాఖండంగా, దివ్యక్షేత్రంగా రూపుదిద్దుకోనుందని అన్నారు. ఆలయ పరిసరాల్లో విశాలమైన ప్రదేశాలు, ఓపెన్ యాంఫిథియేటర్లు, పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రాలకు అనువైన వసతులు అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు.సుమారు రూ.12 కోట్లతో గుడి చెరువు బండ్ పార్క్ లో ఆదిశివుడి ప్రతిమ వద్ద అభివృద్ధి చేసిన ఆహ్లాదకరమైన వాతావరణానికి ఇప్పటికే రోజుకు సుమారు 2,000 మంది పర్యాటకులు వస్తున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రాతినిధ్యంలో తరతరాలు గుర్తుంచుకునేలా అత్యున్నత నాణ్యతా ప్రమాణాలతో రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు దేవాదాయ శాఖ తరఫున పూర్తి స్థాయిలో కృషి చేస్తామని తెలిపారు.చిత్తశుద్ధితో పనులు చేయాలి రాజన్న ఆలయ విస్తరణ అభివృద్ధి పనులను చిత్తశుద్ధితో పూర్తి చేయాలని సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు సూచించారు. ప్రతి పనిని శ్రద్ధగా.. అందరూ సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. రాజన్న ఆలయ వైభవం మరింత చాటేలా గొప్పగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ పెట్టారని తెలిపారు. అందరూ కలిసి కట్టుగా పని చేయాలని ఆదేశించారు. త్వరలో మరో మీటింగ్ పెడతామని వివరించారు.ఉన్నతాధికారుల సూచనల మేరకు.ఉన్నతాధికారుల సూచనల మేరకు రాజన్న ఆలయ విస్తరణ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని వీటీఏడీఏ వైస్ ఛైర్మన్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఆలయ పనులపై ప్రతి వారం సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నామని, దానికి అనుగుణంగా మిగతా పనులు పూర్తి చేయిస్తున్నామని వివరించారు. ప్రతి పనికి గడువు విధించి పూర్తి చేయిస్తున్నామని తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో వేములవాడ ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, ఆర్ అండ్ బీ ఎస్ఈ భీమ్లా నాయక్, ఆలయ ఈఈ రాజేష్, తహసీల్దార్ జయంత్ కుమార్, విద్యుత్ శాఖ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# పరకాలలో బీఆర్ఎస్ భారీ నిరసన ర్యాలీ

## 1000 రోజులైనా ఒక్క హామీ అమలు కాలేదు
## మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



వాస్తవం : పరకాల
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు గడిచినా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం పరకాలలో కాంగ్రెస్ వైఫల్యాలపై భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ నుంచి బస్టాండ్ వరకు 420 అడుగుల భారీ ఫ్లెక్సీతో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీ ప్రారంభించి, బస్టాండ్ కూడలిలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, రెండు లక్షల ఉద్యోగాల హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. 100 రోజుల్లో హామీలు అమలు చేస్తామని దేవుళ్లపై ఒట్లు వేసి, బాండ్ పేపర్లపై సంతకాలు చేసి హామీ ఇచ్చినా, 1000 రోజులు గడిచినా ఒక్క హామీ నెరవేరలేదని ఆరోపించారు. రైతులు, మహిళలు, యువత, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజలు మోసపోతారని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముందే హెచ్చరించారని గుర్తుచేశారని, ఇక కాంగ్రెస్ ను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని అన్నారు. హామీలు వెంటనే అమలు చేయకపోతే నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగరేణి ఉద్యోగులకు సైబర్ నేరాలు

## రోడ్డు భద్రతపై అవగాహన



వాస్తవం : గోదావరిఖని
ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి ఆధ్వర్యంలో గోదావరిఖని వి.టి.సి.లో సింగరేణి సూపర్వైజర్లు ఉద్యోగులకు సైబర్ మోసాలు రోడ్డు ప్రమాదాల నివారణ సోషల్ మీడియా వినియోగం, సమాజంలో ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత గంజాయి వినియోగం వల్ల కలిగే అనర్థాలు ఆరోగ్యంపై దుష్ప్రభావాలు తదితర అంశాలపై ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ.... సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, అనుమానాస్పద లింక్‌లను నమ్మవద్దని సూచించారు ఎవరితోనూ ఓటీపీ బ్యాంక్ ఖాతా వివరాలు ఏటీఎం/క్రెడిట్ కార్డు వివరాలు పాస్‌వర్డ్‌లు వంటి వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని తెలిపారు సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని తప్పుడు సమాచారం అభ్యంతరకరమైన లేదా ఇతరులకు ఇబ్బంది కలిగించే పోస్టులను షేర్ చేయకుండా జాగ్రత్త వహించాలని వివరించారు అదేవిధంగా వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని హెల్మెట్ సీట్‌బెల్ట్ వినియోగించాలని మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వాటి వినియోగం ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపడంతో పాటు వ్యక్తిగత, కుటుంబ మరియు సామాజిక జీవితంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వి.టి.సి. ఇన్‌చార్జి మాధవరెడ్డి పోలీస్ సిబ్బంది సింగరేణి సంస్థకు చెందిన సుమారు 100 మంది ఉద్యోగులు పాల్గొన్నారు.

# మత ప్రచారాలు చేస్తే ఊరుకునేదే లేదు

## అఖిల భారతీయ విద్యార్థి పరిషత్
## ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్




వాస్తవం : చేవెళ్ల
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో షాబాద్ నగరంలో ఉన్నటువంటి నవజీవన్ హైస్కూల్లో విద్యార్థులతో బైబిల్ లో ఉన్నటువంటి ప్రార్థనలు చేపించడం స్కూల్ లోకి పాస్టర్స్ వచ్చి విద్యార్థులతో మాట్లాడి వారిపై నీళ్లు చల్లడం వంటివి జరుగుతున్నాయి. అక్కడ జరిగే విషయం తెలుసుకున్న ఏబీవీపీ కార్యకర్తలు అక్కడికి వెళ్లి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ... విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యం మీద నమ్మకంతో పాఠశాలలకు పంపుతున్నారని కానీ వారు స్కూల్లోనే మత ప్రచారాలు చేస్తూ విద్యార్థులలో చిన్నప్పటినుండే మత కల్లోలాలు సృష్టిస్తున్నారని వారు అన్నారు. ఇక్కడ ఇంత అన్యాయం పిల్లలకు జరుగుతున్నా కూడా ఎంఈఓ, డిఈఓ ఈ విషయాలపై ఎందుకు స్పందించట్లేదని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా ఇలాంటి పాఠశాలల పైన తగిన చర్యలు తీసుకోవాలని, పాఠశాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏబీవీపీ కార్యకర్తలు మల్లేష్, శ్రీకాంత్, లోకేష్, కార్తీక్, అరవింద్, బన్నీ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ



## ఈనెల 5,6,12,13 తేదీల్లో నిర్వహణ
## రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి
ఓటర్ల జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ' కార్యక్రమములో భాగంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ప్రతి పోలింగ్ కేంద్రంలో ఈ నెల 5, 6,12, 13 తేదీల్లో ఓటరు నమోదు ప్రత్యేక ప్రచార కార్యక్రమము నిర్వహించనున్నట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడించారు. సంబంధిత బూత్ లెవల్ అధికారులు ప్రత్యేక ప్రచార కార్యక్రమం జరిగే రోజుల్లో నిర్దేశిత పోలింగ్ స్టేషన్‌లలో అందుబాటులో ఉంటారని తెలిపారు సంబంధిత బూత్ లెవల్ ఏజెంట్లు కూడా ప్రత్యేక ప్రచార కార్యక్రమం జరిగే రోజుల్లో నిర్దేశిత ప్రదేశాల్లో హాజరవుతారని పేర్కొన్నారు. బూత్ లెవల్ అధికారి సంబంధిత బూత్ లెవల్ ఏజెంట్ల సమక్షంలో ముసాయిదా ఓటరు జాబితాను పరిశీలించి, అందులో ఉన్న తప్పులు, సవరణలు, ఇతర లోపాలను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రత్యేక ప్రచార కార్యక్రమాల సందర్భంగా దరఖాస్తుదారులు, ఓటర్లు సంబంధిత నిర్దేశిత పోలింగ్ స్టేషన్‌లకు హాజరై ముసాయిదా ఓటరు జాబితాను పరిశీలించవచ్చని పేర్కొన్నారు. ఓటరు నమోదు అధికార కార్యాలయాల్లో క్లెయిమ్‌లు, అభ్యంతరాలు సమర్పించే విధానంతో పాటు, ఫారం-6, ఫారం-7, ఫారం-8 ద్వారా తమ క్లెయిమ్‌లు, అభ్యంతరాలను కూడా సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.

# కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం

## అడ్డగూడూరు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు
## ననుబోతు సైదులు



వాస్తవం : అడ్డగూడూరు
వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యమని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ననుబోతు సైదులు యాదవ్ విమర్శించారు. బుధవారం అడ్డగూడూరు మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య పద్ధతుల ద్వారా నిరసన వ్యక్తం చేయాలి తప్ప దౌర్జన్యాలకు పాల్పడడం సరికాదన్నారు. రాజకీయంగా బిజెపి పార్టీని ఎదుర్కోలేక కాంగ్రెస్ నాయకులు ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు, అన్ని వర్గాల ప్రజల కోసం ఏ సమస్య వచ్చినా వాటిపై కొట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసమే బిజెపి పార్టీ పనిచేస్తుందన్నారు. భువనగిరి, నల్లగొండ బిజెపి పార్టీ కార్యాలయాలపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజుల పాలనలో రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో అభివృద్ధి చేశారో తెలపాలని ప్రశ్నించారు. రోడ్లు, ప్రభుత్వ స్కూలు, ప్రభుత్వ ఆస్పత్రులు, ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లిన ప్రజలకు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నా రన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా పార్టీ కార్యాలయల పై దాడి చేయడం సిగ్గుచేటు అన్నారు. రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190
వాస్తవం

# తెగని పంచాయితీ..

## తగ్గని కొండా..రేవంత్‌తో ఢీ అంటే ఢీ



ఢిల్లీ వేదికగా కొండా సురేఖ వ్యవహారం కొత్త మలుపు తీసుకుంది. తన పైన హైకమాండ్ చర్యలకు సిద్దం అవుతున్న వేళ కొండా సురేఖ నేరుగా సీఎం రేవంత్‌తో అమీ తుమీకి సిద్దం అయ్యారు. తనపైన చర్యలు తీసుకునే ముందే రేవంత్ పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పార్టీ చీఫ్ ఖర్గేతో భేటీ అయిన కొండా ఆ తరువాత ఈ వ్యాఖ్యలు చేశారు. బీసీ కార్డు తెర మీదకు తీసుకొచ్చారు. తన పైన వేటు వేస్తే ఆ వెంటనే తీసుకోవాల్సిన నిర్ణయాలతోనూ సురేఖ సిద్ధం అయినట్లు తెలుస్తోంది.

**తనపైన చర్యలు తీసుకునే ముందు రేవంత్ పైన చర్యలు తీసుకోవాలి**

**ఢిల్లీలో తేల్చేసిన కొండా సురేఖ**

**నా కుమార్తె చేసిన వ్యాఖ్యలకు నేనెలా బాధ్యత వహిస్తా?**

**పదేళ్లు సీఎంగా ఉంటానని రేవంత్ ఎలా చెబుతారు?**

**పరకాల సీటు రేవంత్ ఎలా ప్రకటిస్తారు?**

**ఇది క్రమశిక్షణా రాహిత్యం కిందకు రాదా?**

**రేవంత్ పైన చర్యలు ఉండవా?**

**తెరమీదకి బీసీ కార్డు**



న్యూఢిల్లీ : ఢిల్లీ వేదికగా కొండా సురేఖ వ్యవహారం కొత్త మలుపు తీసుకుంది. తన పైన హైకమాండ్ చర్యలకు సిద్దం అవుతున్న వేళ కొండా సురేఖ నేరుగా సీఎం రేవంత్‌తో అమీ తుమీకి సిద్దం అయ్యారు. తనపైన చర్యలు తీసుకునే ముందే రేవంత్ పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పార్టీ చీఫ్ ఖర్గేతో భేటీ అయిన కొండా ఆ తరువాత ఈ వ్యాఖ్యలు చేశారు. బీసీ కార్డు తెర మీదకు తీసుకొచ్చారు. తన పైన వేటు వేస్తే ఆ వెంటనే తీసుకోవాల్సిన నిర్ణయాల తోనూ సురేఖ సిద్ధం అయినట్లు తెలుస్తోంది. కొండా సురేఖ ఢిల్లీ కేంద్రంగా మరో సంచలనానికి కారణమయ్యారు. సీఎం రేవంత్‌తో పాటుగా కేబినెట్ మంత్రులను టార్గెట్ చేశారు. తాను తప్పు చేయలేదని.. తన కుమార్తె చేసిన వ్యాఖ్యలను తాను బాధ్యత ఎలా వహిస్తానని ప్రశ్నిస్తున్నారు. తనకు అసలు నోటీసులు ఇవ్వటమే తప్పు అని తేల్చి చెప్పారు. రాహుల్ పదే పదే మహిళలు స్వతంత్రంగా బతకాలని చెబుతూ ఉంటారని.. ఇప్పుడు చర్యలు ఎలా తీసుకుంటారని ప్రశ్నిస్తున్నారు. బీసీ అయిన తన పైనే చర్యలు ఉంటాయా.. రేవంత్ పైన వ్యాఖ్యలు చేస్తన్న ఇతర వర్గాలకు చెందిన వారి పైన ఉండవా అంటూ ప్రశ్నించారు. తానే పదేళ్లు సీఎంగా ఉంటానని రేవంత్ ఎలా చెబుతారని సురేఖ నిలదీశారు. పరకాల సీటు రేవంత్ ఎలా ప్రకటిస్తారని.. ఇది క్రమ శిక్షణా రాహిత్యం కిందకు రాదా అని అడుగుతున్నారు. ముఖ్యమంత్రిగా తానే ఉంటానని చెబుతున్న రేవంత్ పైన చర్యలు ఉండవా అంటూ ప్రశ్నిస్తున్నారు. తన బిడ్డను రెచ్చ గొడితే స్పందించిందని .. ఇదే విషయాన్ని తాను రాహుల్, ప్రియాంక, కేసీ వేణు గోపాల్‌కు లేఖ ద్వారా వివరించానని చెప్పు కొచ్చారు. కాగా.. ఇదే సమయంలో కొండా సురేఖ తనతో పాటుగా తన భర్త సామాజిక వర్గాలను ప్రస్తావిస్తూ బీసీ కార్డు తెర మీదకు తీసుకొచ్చారు. పార్టీ ఇంఛార్జ్ మీనాక్షీ నటరా జన్‌కు పూర్తి వివరణ ఇచ్చానని వెల్లడించారు. రేవంత్ చేసే పనులు.. వ్యాఖ్యలు పార్టీ క్రమ శిక్షణ కిందకు రావా అంటూ ప్రశ్నిస్తున్నారు. అధిష్ఠానానికి చెప్పాల్సింది చెప్పానని.. వారు ఏ నిర్ణయం తీసుకుంటారో చూద్దామని వ్యాఖ్యానించారు. సురేఖ వ్యాఖ్యలతో హైక మాండ్ ఏ చర్యలు తీసుకున్నా.. తాను సిద్దంగానే ఉన్నట్లుగా సురేఖ సంకేతాలు ఇచ్చారు. ఈ వ్యాఖ్యల తరువాత సురేఖ పైన వేటు ఖాయమనే ప్రచారం సాగుతోంది. అదే జరిగితే సురేఖ సైతం తన నిర్ణయంతో సిద్దమైనట్లు తెలుస్తోంది. సంచలన నిర్ణయం వైపే సురేఖ కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. దీం తో.. ఇప్పుడు సురేఖ ప్రశ్నల వేళ..హైక మాండ్ వేచి చూసే ధోరణితో ఉంటుందా.. చర్య తీసుకుంటారా అనేది ఆసక్తికరంగా మారుతోంది.

# ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం**

**హాజరైన ఎమ్మెల్యే మల్లారెడ్డి జక్కా వెంకట్ రెడ్డి**



**మేడిపల్లి : వాస్తవం :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్న సందర్భంగా.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమం పీర్జాదిగూడలో ఘనంగా జరిగింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు.. మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎన్నికల హామీలను ప్రజలకు మరోసారి గుర్తు చేస్తూ 420 మీటర్ల భారీ ఫ్లెక్సీతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాల్సిన హామీలు, బాకీగా ఉన్న హామీలను వివరిస్తూ బాకీ కార్డులు, కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో తాగునీరు, విద్యుత్ వంటి కనీస అవసరాల విషయంలో కూడా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు, పథకాల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని తెలిపారు. మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ..420 హామీలను ప్రజల ముందుం చి.. వాటి అమలు పరిస్థితిని ప్రజలకు వివరించ డమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని రాబోయే ఏడు రోజుల పాటు రోజుకొక నిరసన కార్యక్రమం నిర్వహించి.. ప్రభుత్వంపై పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్తూరి మహేష్, మధుసూదన్ రెడ్డి, కౌడే పోచయ్య, మహిళా అధ్యక్షురాలు నిర్మల, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనో రంజన్ రెడ్డి, యూత్ అధ్యక్షులు ప్రభు, జావీద్ ఖాన్, శ్యామల శ్రీనివాస్, ఖదీూ అధ్యక్షులు ఆకుల సత్యనారాయణతో డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కవిత చేతుల్లో బీఆర్ఎస్ అక్రమాస్తుల బండారం

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**హైదరాబాద్, సెప్టెంబరు 2 :** బీఆర్ఎస్, ,హరీశ్‌రావు అక్రమాస్తుల వివరాలన్నీ కేసీఆర్ కుమార్తె కవితకే పూర్తిగా తెలుసునని, వాటి గుట్టు ఆమె ద్వారానే బయటకువస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. చేతనయితే ఆమె అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి, ఎంపీ వేంనరేందర్‌రెడ్డి తదితరులతో కలిసి ఆయన బుధవారం సచివాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సొంతింటి ఆడబిడ్డకే న్యాయం చేయలేని మీరు.. రాష్ట్రంలోని పేదింటి ఆడబిడ్డలను చూసుకుంటామంటే నమ్ముతారా? అని నిలదీశారు. దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేనిరీతిలో బీఆర్ఎస్‌కు రూ.1,489 కోట్ల నిధులు ఎలా వచ్చాయో? ఆ పార్టీ నేతలు ప్రజలకు లెక్క చెప్పాలని డిమాండ్ చేశారు. దళితులు, రాష్ట్ర ప్రజలను కొల్లగొట్టి ఆస్తులు కూడబెట్టారని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో అమాయక ప్రజలను, రైతులను 22ఏ నిషేధిత జాబితా పేరుతో బెదిరించి, ధరణి ద్వారా విలువైన భూములు కొల్లగొట్టారని మంత్రి పొంగులేటి అన్నారు. ఇప్పుడు ఆ భూములను క్రమబద్ధీకరించుకోవడానికి ప్రయత్నిస్తున్నారని, దీన్ని ఉపేక్షించబోమన్నారు. ఎన్నికలకు 3 నెలల ముందు 580 ఎకరాల భూములకు ఓఆర్‌సీలు (స్వాధీన హక్కుపత్రం) ఇచ్చి,, పొరుగు రాష్ట్రానికి చెందిన రాజులకు కట్టబెట్టారని ఆరోపించారు. దాని వెనుక పొడుగాటి నేత ఉన్నారని, ఆధారాలతోనే ఈ విషయాలు మాట్లాడుతున్నట్లు స్పష్టం చేశారు. 22ఏ సమస్యలను పరిష్కరించి, బాధితులకు న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్-బీజేపీ ఒకే తాను ముక్కలని అన్నారు. తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని రూ.8.21 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టి, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆ పార్టీ నేతలు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గత అప్పులకు తాము వడ్డీలు చెల్లిస్తూ, మరోవైపు సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. 2023లో కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో కొన్ని అమలు చేయలేకపోయామని అంగీకరించారు. ఒక్కొక్కటి నెరవేరుస్తూ వస్తున్నామని, అన్నింటినీ అమలు చేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ తమ ప్రభుత్వం వచ్చాక 200 యూనిట్ల ఉచిత విద్యుత్, పేదలకు సన్నబియ్యం, 15 లక్షల రేషన్‌కార్డులను మంజూరు చేసినట్టు చెప్పారు. త్వరలోనే 3 లక్షల మందికి కొత్తగా పింఛన్‌లు ఇవ్వబోతున్నామని చెప్పారు. నియోజకవర్గానికి ఒక తెలంగాణ పబ్లిక్ స్కూల్‌తో పాటు, ఒక్కొక్కటి రూ.200 కోట్లతో సమీకృత గురుకులాలను నిర్మిస్తున్నామని వెల్లడించారు. దొర పాలనలో వరి వేస్తే ఉరి అన్నారని.. తమ ప్రభుత్వంలో వరి పండించిన రైతుకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తున్నామని తెలిపారు. ఈ 1000 రోజుల్లో రైతులకు పలు పథకాల కింద 1.76లక్షల కోట్ల ప్రయోజనాలను అందించామన్నారు. త్వరలోనే ఉద్యోగాల భర్తీకి కొత్త నోటిఫికేషన్‌లు ఇవ్వబోతున్నట్టు చెప్పా రు. ఎవరెన్ని కుట్రలు చేసినా.. హైదరాబాద్‌లో లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేసి తీరుతామన్నారు. తెలంగాణ ఇచ్చిన సమయంలో కుటుంబ సమేతంగా వెళ్లి సోనియాను కలిసి దేవత అన్నవాళ్లు, ఇప్పుడు ఆమె తనయుడు రాహుల్‌ను ఎక్కడ చచ్చాడని అంటున్నారని.. ఇంత సంస్కారహీనంగా మాట్లాడితే రాష్ట్ర ప్రజలు క్షమించబోరన్నారు. అధికారంలోకి వస్తామంటూ బీఆర్ఎస్ నేతలు పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు.

## రోడ్డుపైనే భార్యను కత్తితో హత్య చేసిన భర్త



**వాస్తవం :ఎల్లారెడ్డిపేట :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం పదిర గ్రామంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. బుధవారం రాత్రి రోడ్డుపైనే ఓ వ్యక్తి తన భార్యను కత్తితో దాడి చేసి హత్య చేశాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ముస్తాబాద్ మండలం చికోడు గ్రామానికి చెందిన పల్లపు సురేష్‌కు గండికోట జ్యోతి (35)తో 11 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. కొంతకాలంగా భార్యాభర్తల మధ్య కుటుంబ కలహాలు జరుగుతున్నట్లు సమాచా రం. ఈ క్రమంలో బుధవారం రాత్రి పదిర గ్రామంలో సురేష్ తన భార్య జ్యోతిపై కత్తితో దాడి చేయడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలుస్తోంది. జ్యోతిని కాపాడేందుకు ప్రయత్నించిన ఆమె అత్త ఎల్లవ్వపై కూడా సురేష్ దాడి చేసినట్లు స్థానికులు తెలిపారు.

## బావిపైకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు




**వాస్తవం : చిగురుమామిడి:** ఓ వైపు నాలుగు వరుసల రహదారి నిర్మాణం పనులు జరుగుతుండటంతో పాటు బస్సులో సామర్థ్యానికి మించి దాదాపు ప్రయాణికులు ఉండటంతో ఒక్కసారిగా బస్సు ఎగిరిపడి రహదారి పక్కన వ్యవసాయ బావి పైకి వెళ్లిన ఘటనతో బస్సులో ప్రయాణికులు,వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు. బుధవారం హుస్నాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు కరీంనగర్ నుండి హుస్నాబాద్ వస్తున్న క్రమంలో సుందరగిరి శివారులో రహదారి పక్కన వ్యవసాయ బావి పైకి దూసుకెళ్లింది. స్థానికులు ప్రయాణికుల వివరాల ప్రకారం హుస్నాబాద్ బస్సు స్టీరింగ్ రాడ్ ఉన్నపళంగా ఊడిపోవడంతో బస్సు డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడు,రహదారి పక్కనే ఉన్న రైతు కావటి బక్కయ్యకు చెందిన వ్యవసాయ బావిలోకి దూసుకెళ్లింది. ప్రమాద సమయంలో బస్సు వేగం తక్కువగా ఉండటంతో పెద్ద ప్రమాదం తప్పిందని, ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారని స్థానికులు తెలిపారు. బస్సులోని ప్రయాణికులకు తీవ్ర గాయాలు కాకుండా కేవలం స్వల్ప గాయాలతో సురక్షి తంగా బయటపడ్డారని ప్రమాద శబ్దం విన్న వెంటనే గ్రామస్థులు సంఘటనా స్థలానికి చేరుకుని, ప్రయాణికులను బస్సులో నుంచి బయటకు తీసి ఉపశమనం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు,ఆర్టీసీ, స్థానిక రెవెన్యూ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఇదిలా ఉండగా ఇటీవల కాలంలో హుస్నాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ప్రయాణాలు ఒకదాని తరువాత మరొకరు వరుసగా జరుగుతున్నాయని పరిమితికి మిం చిన ప్రయాణికులతో ఘటనలు జరుగుతున్నాయని అధికారులు ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.